నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 29-8-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 22 పేజీలు:6 వెల: రూ.1/-

రోవర్ ప్రజ్ఞాన్ మూన్ వాక్‌లో భారీ అగాధం.. రూటు మార్చిన శాస్త్రవేత్తలు

బెంగుళూరు ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చంద్రయాన్-3కి చెందిన రోవర్ ప్రజ్ఞాన్ ప్రస్తుతం మూన్‌పై వాక్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ రోవర్ వెళ్తున్న దారిలో భారీ అగాధం ఎదురైంది. చంద్రుడి ఉపరితలంపై దాదాపు నాలుగు మీటర్ల విస్తీర్ణం ఉన్న గొయ్యిని గుర్తించారు. దీంతో ప్రజ్ఞాన్ రోవర్ రూటును మార్చేశారు. రోవర్‌కు ఉన్న నావిగేషన్ కెమెరాలు ఆగస్టు 27వ తేదీన ఆ క్రాటర్ ఫోటోను తీశాయి. ఆ ఫోటోను ఇవాళ ఇస్రో తన సోషల్ మీడియా అకౌంట్‌లో అప్‌లోడ్ చేసింది. ఆ గొయ్యి రోవర్ ప్రజ్ఞాన్‌కు సుమారు మూడు మీటర్ల దూరంలో ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో మళ్లీ రోవర్‌ను వెనక్కి తీసుకెళ్లారు. అయితే ఇప్పుడు ఆ రోవర్ కొత్త రూట్లో సురక్షితంగా వెళ్తున్నట్లు ఇస్రో పేర్కొన్నది.

ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.సత్య ప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసల కోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్.డి.వో., ఆనంద్ కుమార్, వేములవాడ ఆర్డీఓ పి.మధుసూధన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య , జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సమాజ సేవకు దక్కిన ఉత్తమ సేవ అవార్డు

అవార్డు అందుకున్న మండల నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి.

మహబూబాబాద్, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణి కార్యక్రమంలో మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తికి ఉత్తమ సేవ అవార్డు వరించింది, సోమవారం రోజున హైదరాబాద్ బాబు జగ్జీవన్ రావ్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో సమాజంలో ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్,అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకటరమణారావు మరియు కేయూ మాజీ ప్రొఫెసర్ విజయ్ బాబు గార్ల చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ గత కొంతకాలంగా నేను చేసిన సమాజసేవలో భాగంగా వృద్ధులకు చలికాలంలో దుప్పట్ల పంపిణి, ఆరోగ్య విషయంలో ఉచితంగా మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు గుర్తింపుగా అవార్డు రావడం ఎంతో ఆనందాన్నిచ్చిందని, అవార్డు అందించిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరీ నవీన్, తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు పల్లెర్ల రమేష్, తోరూర్ మండల అధ్యక్షులు కొండ్లే ఉమేష్, రాష్ట్ర ఎన్విరాన్మెంట్ అధ్యక్షులు మహేష్, సోమారపు పరుశురాములు వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నేటి కందం– నేటికీ అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ సురగంగాలహరి వెలసి
వరలుచు నున్నట్టి తెలుగు భాషా యోషన్
పరదేవతగా నాటబూచు
పరవశ మొప్పంగ యుప్పవమ మొలరుపవెన్ !!

–రాధశ్రీ

(ఆగష్టు 29 తెలుగు మాతృభాషా దినోత్సవం...) సెల్:9494481210

గణేష్ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు- మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 28:వచ్చే నెలలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. సోమవారం ఎంసీహెచ్ఆర్ డీలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రి మల్లారెడ్డిలతో కలిసి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, సురభి వాణి దేవి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, ఎంఏయూడీ స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్, ట్రాన్స్ పోర్ట్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, వాటర్ వర్క్స్ ఎండీ దాన కిషోర్, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, టీఎస్ఎస్ పీడీసీఎల్ ఎండీ రఘుమారెడ్డి, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ సంజయ్ జైన్, హెల్త్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ లు అనుదీప్ దురిశెట్టి, హరీష్, అమయ్ కుమార్, సమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, ఇరిగేషన్ సీఈ ధర్మా, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి భగవంతరావు, బాలాపూర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైఎంసీఏ గణేష్ ఉత్సవ కమిటీలతో పాటు వివిధ గణేష్ ఉత్సవ మండపాల కమిటీల సభ్యులు రామరాజు, ప్రభాకర్, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ లు సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర, నమాచార శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, కల్చరల్ డైరెక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ? జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు దేశంలోనే హైదరాబాద్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. ప్రధానంగా ఖైరతాబాద్ లో నిర్వహించే అతిపెద్ద విగ్రహ నిమజ్జనాన్ని లక్షలాది మంది ప్రత్యేకంగా వీక్షిస్తారని చెప్పారు. అదేవిధంగా బాలాపూర్ వినాయకుడి శోభాయాత్ర అనంతరమే మిగతా మండపాల నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతూ వస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గడిచిన 9 సంవత్సరాలలో ప్రతి ఏటా గణేష్ నవరాత్రులతో పాటు బోనాలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి, బతుకమ్మ, రంజాన్, బక్రీద్, క్రిస్మస్, వంటి అన్ని పండుగలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తూ అన్నివర్గాల ప్రజా ఆచారాలు, సాంప్రదాయాలను గౌరవిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారి ఆచారాలను కూడా తెలంగాణ ప్రభుత్వం గౌరవిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

హిందూ ఆచారంలో ఏ శుభకార్యం తలపెట్టినా ముందుగా వినాయకుడికి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. పండుగలను ప్రజలు గొప్పగా జరుపుకోవాలనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అత్యంత ఘనంగా నిర్వహించే గణేష్ ఉత్సవాలకు తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం కోసం వివిధ చెరువులు, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాండ్స్ ల వద్ద కూడా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని చెప్పారు. విగ్రహాల శోభాయాత్ర నిర్వహించే అన్ని రహదారులను అభివృద్ధి, మరమ్మతులు చేపట్టడం, లైటింగ్ ఏర్పాటు, చెట్ల కొమ్మలు ఎక్కడా అడ్డుగా లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అదేవిధంగా ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు వివిధ జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. నవరాత్రులు ముగిసే వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుందని చెప్పారు. అంతేకాకుండా వివిధ శాఖల సమన్వయం కోసం కంట్రోల్ రూమ్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఎక్కడ కూడా అంతరాయం ఏర్పడకుండా చూసేందుకు ప్రత్యేకంగా ట్రాన్స్ ఫార్మర్ లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నిమజ్జన ప్రాంతాలు, శోభాయాత్ర నిర్వహించే ప్రాంతాల్లో భక్తులకు త్రాగునీటిని అందించేందుకు వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కేంద్రాలు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.

పారిశుధ్య నిర్వహణ కోసం జీహెచ్ఎంసీ అదనపు సిబ్బందిని నియమించి రౌండ్ ద క్లాక్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలకు జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. చివరి నిమజ్జనం రోజు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఏర్పాట్ల విషయంలో ఉత్సవాల నిర్వహకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వినాయకుడి పూజకు అవసరమైన 21 రకాల పత్రి అందుబాటులో ఉండటం లేదని, పలువురు ఉత్సవాల నిర్వహకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి అటవీశాఖ అధికారులతో సంప్రదించి పత్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విగ్రహాలను నిమజ్జనం కోసం తీసుకెళ్ళే వాహనాలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. మన పండుగలకు ఎంతో విశిష్టత ఉందని, అనేక పండుగలు నేడు విశ్వవ్యాప్తం అయ్యాయని, మనకెంతో గర్వకారణమన్నారు.

సాయి చంద్ కుటుంబ సభ్యులకు రూ. 50 లక్షల ఆర్థిక సాయం

మహబూబ్‌నగర్, ఆగష్టు 28: ఇటీవల మృతి చెందిన ఉద్యమ గాయకుడు సాయిచంద్ కుటుంబ సభ్యులకు భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం మహబూబ్నగర్ జిల్లా అమరచింతలో సాయిచంద్ తండ్రి కి 25 లక్షల రూపాయలు, సోదరికి 25 లక్షల రూపాయల చెక్కులను మంత్రి శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సాయిచంద్ కుటుంబ సభ్యులకు చెక్కులను అందించామన్నారు. ఇప్పటికే సాయి సతీమణి రజనికి గిడ్డంగుల శాఖ చైర్మన్ పదవి ఇచ్చిన విషయం వివిధమే. హైదరాబాదులో సాయి చంద్ ఇద్దరు పిల్లలకు తలా 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నారు.

దళిత, గిరిజనుల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం : మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి

ములుగు , ఆగష్టు 28:(నేట ినిజం ప్రతినిధి): : దేశ చరిత్రలో తొలిసారిగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు 119కి 115 నియోజక వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ను ప్రకటించి సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టించారని, పట్టుమని 10మంది అభ్యర్థులను ప్రకటించలేని పరిస్థితుల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం వారు ములుగు జిల్లాలో పర్యటించి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

జూన్‌లో హఠాన్మరణం చెందిన దివంగత జడ్పీచైర్మన్ కుసుమ జగదీశ్వర్ కుటుంబ సభ్యులకు మంత్రులు, కార్యకర్తల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ సమకూర్చిన రూ.కోటి 50లక్షల విలువైన చెక్కును అందజేశారు. అనంతరం మంత్రులు మాట్లాడ ుతూ.. రానున్న ఎన్నికల్లో ములుగు గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీని నమ్ముకొని పనిచే సే నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.

జగదీశ్వర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రులు

కుసుమ జగదీశ్వర్ కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ సూచనల తో ఆర్థిక సాయాన్ని అందించా మని అన్నారు. జగదీశ్వర్ కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ములుగు జిల్లాలో రూ. 65కోట్లతో కలెక్టరేట్, రూ. 100 కోట్లతో మెడికల్ కాలేజీని నిర్మిస్తున్నామని చెప్పారు. దళిత, గిరిజనుల కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ దళితులకు, గిరిజనులకు చేసింది ఏమీ లేదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రెండేళ్లకోసారి రూ. 100 కోట్లతో సమ్మక్క-సారలమ్మ జాతరలను ఘనంగా నిర్వహిస్తోందని, మేడారం వనదేవతల పేర్లు పలికే అర్హత కాంగ్రెస్, బీజేపీలకు లేదని అన్నారు. ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రతిపక్ష పార్టీలు ఇప్పటి వరకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మానుకోట ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమళ్ల ప్రకాశ్, రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, ములుగు, భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థులు బడే నాగజ్యోతి, తెల్లం వెంకట్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మా ఓట్లన్నీ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌కే - నాయిబ్రాహ్మణ సంఘం ఏకగ్రీవ తీర్మానం..!

కరీంనగర్, ఆగష్టు 28: చెన్నూరు నియోజకవర్గం లో సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బాల్క సుమన్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. అభివృద్ధి, సంక్షేమం లో చెన్నూరు నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తున్న బాల్క సుమన్ కి అండగా ఉంటామని తీర్మానాలు చేస్తున్నారు. ఇవాళ చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ కి పూర్తి మద్దతుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. తమ ఓట్లన్నీ మూకుమ్మడిగా సుమన్ కే వేస్తామని ప్రమాణ పూర్వకంగా తీర్మానం చేశారు. కేసీఆర్ పాలనలోనే తమకు అన్ని విధాలా న్యాయం జరిగిందని, సుమన్ నాయకత్వం లోనే చెన్నూరు ప్రగతి పథం లో పయనిస్తోందని నాయి బ్రాహ్మణులు వెల్లడించారు. ఉద్యమ పార్టీ కి, ఉద్యమ నేతకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు మామిడి పోచం, పట్టణ అధ్యక్షుడు వేయి కండ్ల మహేష్, ప్రధాన కార్యదర్శి వేయి కండ్ల నాగ నాగరాజు, ఉపాధ్యక్షులు మామిడి బాపు, కోశాధికారి శ్రీరాముల అశోక్ తో పాటు కుల. పెద్దలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సినీ, రాజకీయ రంగాల్లో విశ్వవిఖ్యాతుడు 'ఎన్టీఆర్'- రాష్ట్రపతి

అమరావతి, ఆగష్టు 28:సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ విశ్వవిఖ్యాతుడని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు.ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముద్రించిన రూ.100 స్మారక నాణేన్ని రాష్ట్రపతి విడుదల చేశారు. ఈసందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ భారతీయ సినిమా చరిత్రలో నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) ఎంతో ప్రత్యేకమన్నారు. రాజకీయాల్లోనూ ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.

భారత చలనచిత్ర రంగం పురోగతిలో ఎన్టీఆర్ పాత్ర అత్యంత కీలకమని చెప్పారు. కృష్ణుడు, రాముడు వంటి పాత్రలతో ఆయన ప్రజల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేవుళ్ల రూపాలను ప్రజలు ఎన్టీఆర్ లో చూసుకున్నారని అన్నారు. రాజకీయాల్లో సైతం ఎన్టీఆర్ ప్రత్యేకతను చాటుకున్నారని చెప్పారు. పేద ప్రజల ఉన్నతి కోసం ఆయన తపించారని తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, తెదేపా అధినేత చంద్రబాబు, భాజపా ఏపీ అధ్యక్షురాలు, ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణతో పాటు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు హాజరయ్యారు.

అది డిక్లరేషన్ సభ కాదు.. కాంగ్రెస్ ఫ్రస్ట్రేషన్ సభ

– బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈ నెల 26వ తేదీన చేవేళ్ల వేదికగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అది డిక్లరేషన్ సభ కాదు.. కాంగ్రెస్ ఫ్రస్ట్రేషన్ సభ అని కేటీఆర్ విమర్శించారు.కర్ణాటకలో కనీసం రేషన్ ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు వచ్చి డిక్లరేషన్ ఇస్తే నమ్మేదెవరు? అని కేటీఆర్ ప్రశ్నించారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ ప్రజలు.. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరిట విజన్ లేని కాంగ్రెస్.. డజన్ హామీలు ఇచ్చినా వాటిని ఎవరూ నమ్మరు అని స్పష్టం చేశారు. ఆ హామీలన్ని గాలిలో దీపాలే అని కేటీఆర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75ఏండ్ల తర్వాత కూడా ఎస్సీలు, ఎస్టీలు వెనుకబడి ఉన్నారంటే.. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కర్ణాటకలో నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి పాలించే ఎబిలిటీ లేదు. ప్రజల్లో.. క్రెడిబిలిటీ లేదు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అంటేనే.. దేశానికే ఓ పరిపాలనా పాఠం అని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి చరిత్ర లేదు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదు. చరిత్ర, భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.

దేశ రక్షణలో భాగస్వాములవడం అభినందనీయం: మంత్రి గంగుల

కరీంనగర్, ఆగష్టు 28: దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో దేశ రక్షణలో భాగస్వాములు కావడం అభినందనీయం అని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ వారు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? దేశ రక్షణ చేయడం అనేది పవిత్ర వృత్తి అని.. దేశ రక్షణలో తమ పిల్లలు ఉండాలని కోరుతూ మిమ్మలని శిక్షణకు పంపించిన తల్లితండ్రులకు నా ప్రణామం అన్నారు. కన్న తల్లీ దండ్రులను మనం ఏ విధంగా గౌరవిస్తామో దేశాన్ని కూడా అలాగే గౌరవించాలని అన్నారు. ఇంటర్ నుండి దేశ రక్షణలో భాగస్వాములు కావాలని బాధ్యతగా ఎదుగుతున్న మీ భవిష్యత్ గొప్పగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.

తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో ఉద్యోగాలు లేక వలసలు వెళ్ళే పరిస్థితి ఉండేదని, కానీ ప్రస్తుతం స్వరాష్ట్రంలో మన రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల వారు ఉద్యోగాల కోసం వలసలు వస్తున్నారని తెలిపారు. కష్టపడి చదివే వారికి తెలంగాణ ప్రభుత్వంలో ఒక ఉద్యోగం మీ కోసం ఎదురు చూస్తూ ఉంటుందని అన్నారు. చేసే వృత్తి ఎదైనా గౌరవంగా ఉండాలని, ఒకప్పుడు రాజకీయాలు అంటే గౌరవం ఉండేది కాదని నేడు ఆ పరిస్థితి పోయిందని అన్నారు. ఎమ్మెల్యే అంటే ఒక గౌరవం వచ్చిందని, నేటి యువత రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్నానని పిలుపునిచ్చారు.

ఒక డాక్టర్ ఫెయిల్ అయితే ప్రాణం పోతుందని, ఒక ఇంజినీర్ ఫెయిల్ అయితే బ్రిడ్జి కూలిపోతుందని, అదే ఒక లీడర్ ఫెయిల్ అయితే సమాజం కుప్పకూలి పోతుందని అన్నారు. అందుకే ఒక మంచి అడ్మినిస్ట్రేటర్ నాయకుడు అయితే దేశం బాగుంటుందని అన్నారు. ఒకప్పుడు కరీంనగర్ అనగానే నేను రాను అనే పరిస్థితి నుండి నేడు హైదరాబాద్ తర్వాత రెండో గొప్ప నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. రేపటి తరాల కోసమే నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు భవిష్యత్ అంతా మేదేనని అన్నారు.

ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ
శ్రీ మానస ఆర్ట్ థియేటర్
సంయుక్త ఆధ్వర్యంలో
ప్రముఖ రచయిత
శ్రీ తిరుమల వేంకటస్వామి గారు
రచించిన "బాలగేయాలు"
గ్రంథావిష్కరణ & అంకితోత్సవం
ప్రముఖ రచయిత
శ్రీ టి.హెచ్. సత్యరాజారావు గారు
రచించిన "భూ విలాపము"
గ్రంథావిష్కరణ & అంకితోత్సవం

తేది : 04-09-2023 సోమవారం సా॥ 5-30 గంటలకు
వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం, మొదటి అంతస్తు, హైదరాబాద్

ముఖ్య అతిథి : డా॥ కె.వి.రమణాచారి గారు, ఐ.ఎ.ఎస్. (రిటైర్డ్)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
విభావరులు : డా॥ ఎస్వీ రామారావు గారు,
ప్రముఖ రచయిత, పరిశోధకులు, విమర్శకులు
విశిష్ట అతిథి : డా॥ మామిడి హరికృష్ణ గారు,
సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ
గౌరవ అతిథులు : డా॥ టి. గౌరీశంకర్ గారు, 'బాలగేయాలు' గ్రంథ స్వీకర్త
పుస్తకాల గ్రహీతలు : శ్రీ సుధామ గారు, 'కనిపించని చూపంతే' బాట్స్ ప్రసార సంస్థ, వ్యవస్థాపకులు
పుస్తక పరిచయం (బాలగేయాలు) : డా॥ దుగ్గిరాల గాయత్రి గారు, టి. & టి. ఉపాధ్యాయులు
పుస్తక పరిచయం (భూ విలాపము) : డా॥ ఫణీంద్ర గారు, ప్రముఖ కవి, అధ్యక్షులు, యువభారతి

ఆత్మీయ సత్కారం : శ్రీ పారిన నరసింహాచార్య గారు, శ్రీ రిక్కా రామరావు గారు,
డా॥ రాధశ్రీ గారు, శ్రీ దరోలు సుందరయ్య గారు

బండారుపల్లి రామచంద్రరావు అధ్యక్షులు, మానస | డా॥ లలిత పాణి ఉపాధ్యక్ష

క్రీడామైదానంలో దారి దీపం మేజర్ ధ్యాన్‌చంద్..!

(29 ఆగష్టు "జాతీయ క్రీడా దినం" సందర్భంగా)

మన దేశ క్రీడా జెండాను విశ్వ ఓలంపిక్ క్రీడా వేదికగా మూడు సార్లు (1928, 1932, 1936) జయకేతనం ఎగురవేసిన బుందేల్‌ఖండ్ ఆణిముత్యం అత్యుత్తమ హాకీ క్రీడాకారుడు పద్మభూషనుడు మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు 29 ఆగష్టు 1905ను భరతావని నలుమూలల "జాతీయ క్రీడా దినం"గా ప్రతియేట పాటించుట ఆనవాయితీగా మారింది. భారత వీర సైనికుడు ధ్యాన్‌చంద్ క్రీడా జీవితంలో (1926-48 మధ్య కాలంలో) 1000కి పైగా సార్లు హాకీ బంతితో గోల్స్‌ను ముద్దాడిన ఘనుడిగా ప్రతి ఒక్క భారతీయుడి మదిలో తిష్ట వేశారు. కోట్లాది భారత యువతను క్రీడల వైపుకు ఆకర్షించాలనే లక్ష్యంతో 1991-92లో నెలకొల్పిన దేశ అత్యుత్తమ క్రీడా పురస్కారం 'రాజీవ్‌గాంధీ ఖేల్ రత్న' అవార్డును 2021 నుంచి 'మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న'గా పునర్ నామకరణం చేయడం కూడా ముదావహం. క్రీడాకారులకు ఇవ్వనున్న అవార్డులను ప్రముఖ క్రీడాకారుల పేరున ఇవ్వడం సముచితంగా తోస్తున్నది. 2016 నుంచి దేశ అత్యుత్తమ క్రీడాకారుడికి ప్రదానం చేసే పురస్కారం కూడా "ధ్యాన్‌చంద్ జీవన సాఫల్య అవార్డు"గా అందించడం మనకు తెలుసు.

క్రీడల ప్రయోజనాలు :

క్రీడలతో వ్యక్తిగతంగా శారీరక, మానసిక ఆరోగ్యం, యువతలో జీవన నైపుణ్యాలు, జీవన ఎత్తుపల్లాల నియంత్రణ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్, శారీరక చురుకుదనం, ఒత్తిడి నిర్వహణ, ఆత్మవిశ్వాసాలను పెంచుటలో ఆటలు దోహదపడతాయి. గెలుపోటములను సమానంగా స్వీకరించడం క్రీడా స్ఫూర్తి నేర్పుతుంది. క్రీడలతో ఎముకల పటిష్టత, గుండె సంబంధ ఆరోగ్యం, స్థూలకాయాన్ని దూరం చేయడం, ప్రశాంత నిద్ర, శారీరక అవయవాల సమన్వయం, సమాజంలో గుర్తింపుతో పాటు ఆదర్శంగా నిలవడం, ఊపిరితిత్తుల ఆరోగ్యం, బిపి/షుగర్ నియంత్రణ, నిర్ణయం తీసుకునే నైపుణ్యం, రోగనిరోధక శక్తి పెరుగుదల, ఉద్యోగ సాధన లాంటి ముఖ్య ప్రయోజనాలు ఉన్నాయి.

దేశ క్రీడా కాగడాను విశ్వవ్యాప్తం చేసిన "ఖేల్ రత్నా"లు:

భారతదేశ అత్యుత్తమ చదరంగ ఆటగాడు, బాల మేధావి గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌కు తొలి "ఖేల్ రత్న" పురస్కారాన్ని 1991-92లో ప్రదానం చేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని పొందిన క్రీడా దిగ్గజాల జాబితాలో పంకజ్ అదానీ (బిలియర్డ్స్ అండ్ స్నూకర్), రోహిత్ శర్మ (క్రికెట్), మరియప్ప (పారా అత్లెటిక్స్), మనిక బాత్రా (టేబుల్ టెన్నిస్), వినేష్ పోగట్ (రెస్లింగ్), గీతా సేతి (బిలియర్డ్స్), కరణం మల్లేశ్వరీ (వేయిట్ లిఫ్టింగ్), లియాండర్ పేస్ (టెన్నీస్), సచిన్ టెండూల్కర్ (క్రికెట్), ధన్‌రాజ్ పిల్లై (హాకీ), పుల్లెల గోపీచంద్ (బ్యాడ్‌మింటన్), అభినవ్ బింద్రా (షూటింగ్), అంజు బాబీ జార్జ్ (అత్లెటిక్స్), రాజవర్ధన్ సింగ్ రాథోడ్ (షూటింగ్), మహేంద్ర సింగ్ ధోనీ (క్రికెట్), మేరీ కోమ్ (బాక్సింగ్), విజెందర్ సింగ్ (బాక్సింగ్), సుశీల్ కుమార్ (రెస్లింగ్), సైనా నెహవాల్ (బ్యాడ్మింటన్), గగన్ నరంగ్ (షూటింగ్), సానియా మిర్జా (టెన్నీస్), పి వి సింధూ (షటిల్), సాక్షి మాలిక్ (రెస్లింగ్), విరాట్ కొహ్లీ (క్రికెట్), రాణి రాంపాల్ (హాకీ), బజరంగ్ పునియా (రెస్లింగ్), దీపా మలిక్ (పారాలంపిక్స్), మీరాభాయ్ చానూ (వేయిట్ లిఫ్టింగ్), సర్దార్ సింగ్ (హాకీ), దేవేంద్ర జజరియా (పారాలింపిక్స్), జీతూ రాయ్ (షూటింగ్), దీపా కర్మాకర్ (జిమ్నాస్టిక్స్), రోజన్ సౌధీ (షూటింగ్), యోగేశ్వర్ దత్ (రెస్లింగ్), విజయ్ కుమార్ (షూటర్), యం యస్ సంధూ (షూటింగ్), అంజలి భగత్ (షూటింగ్), బినామోల్ (అత్లెటిక్స్), జ్యోతిర్మయీ (అథ్లెటిక్స్), కుంజారాణి (వేయిట్ లిఫ్టింగ్), పుష్పేంద్ర కుమార్ (యాచింగ్), హోమి మోతివాలా (యాచింగ్), రవి కుమార్ (రెస్లింగ్), మిథాలిరాజ్ (క్రికెట్), లవ్‌లీనా (బాక్సింగ్), శ్రీజేష్ (హాకీ) లాంటి పలు క్రీడాకారులకు చోటు దక్కించుకోవడం హర్షదాయకం. ఈ పురస్కారంలో భాగంగా పతకం, సర్టిఫికెట్, 25 లక్షల నగదు అందించి సన్మానిస్తారు. ఖేల్ రత్నకు తోడుగా అర్జున అవార్డు, ద్రోణాచార్య అవార్డులు కూడా ప్రదానం చేయడం మనకు విదితమే.

ర్యాంకుల వేటలో క్రీడల పట్ల నిర్లక్ష్యం:

ఆధునిక బాలలు/తల్లితండ్రులు ర్యాంకుల, మార్కుల వేటలో కొట్టుకుపోతున్నారు. నేటి స్మార్ట్ చదువులకు తోడుగా క్రీడలు కూడా తోడైతేనే పిల్లల సమగ్రాభివృద్ధి సుసాధ్యం అవుతుందని తల్లితండ్రులు, విద్యార్థులు తెలుసుకోవాలి. మన విద్యలో క్రీడలు ప్రధాన భాగం కావాలి. ఆటలు పిల్లల ముఖాల్లో సంతోష పువ్వులు పూయించాలి. క్రీడా ప్రాంగణం చెమటతో తడిసి ముద్ద కావాలి. యువతలో నిస్సత్తువ తరిమి వేవాలి. క్రీడాకారుడిగా పతకాల పంట పండించాలి. జాతీయ పతాక రెపరెపలను విశ్వవ్యాప్తం చేయాలి. నిర్వీర్య యువతలో క్రియాశీలతను జోడించుటకు ఆటపాటలు ఉపకరణాలుగా మారాలి. ఆటలు కూడా ఉద్యోగాలను పొందడానికి మార్గమని తెలుసుకోవాలి.

నేటి యువభారతం క్రీడా నైపుణ్య జ్ఞానంతో ధ్యాన్‌చంద్ వారసుడిగా దేశ క్రీడా ప్రతిష్టను ఇనుమడింపజేయాలి. క్రీడలు కీర్తి తోరణాలు, ఆటలు అమూల్య ఆరోగ్య ప్రదాతలని రుజువు చేయాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో నూతనంగా ఉద్యోగాలు పొందిన వారికి 51,000 కు పైగా నియామక లేఖలను రోజ్ గార్ మేళాలో పంపిణీ

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ఉద్యోగాల లో నూతనం గా నియమింపబడిన వారికి సంబంధించిన 51,000 కు పైచిలుకు నియామక లేఖల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 ఆగస్టు 28 వ తేదీ నాడు ఉదయం పూట పదిన్నర గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా నియమితులైన వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించనున్నారు.

దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా జరగనుంది. ఈ రోజ్గార్ మేళా కార్యక్రమం ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్), సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్బి), అస్సాం రైఫిల్స్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సిబి) అలాగే ఢిల్లీ పోలీసులు వంటి వివిధ కేంద్ర సాయుధ పోలీసు దళాల (సిఎపిఎఫ్) లో సిబ్బందిని నియమిస్తోంది. దేశవ్యాప్తంగా ఎంపికైన వారు హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని వివిధ సంస్థల్లో కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ), సబ్ ఇన్స్పెక్టర్ (జనరల్ డ్యూటీ), నాన్ జనరల్ డ్యూటీ క్యాడర్ పోస్టుల్లో చేరనున్నారు.

కేంద్ర సాయుధ పోలీసు దళాల (సిఎపిఎఫ్) తో పాటు ఢిల్లీ పోలీసులను బలోపేతం చేయడం ద్వారా అంతర్గత భద్రత, ఉగ్రవాద నిరోధం, తిరుగుబాటు, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడం, దేశ సరిహద్దులను రక్షించడం వంటి బహుముఖ పాత్రను మరింత ప్రభావవంతంగా పోషించడంలో ఈ దళాలకు సహాయపడుతుంది.

ఉద్యోగాల కల్పన కు అత్యున్నత ప్రాధాన్యాన్ని ఇచ్చే విషయం లో ప్రధాన మంత్రి వచన బద్ధత ను నెరవేర్చే దిశ లో రోజ్ గార్ మేళా ఒక అడుగు గా ఉంది. రోజ్ గార్ మేళా ఉద్యోగాల కల్పన ను పెంపొందింప జేయడం లో ఒక ఉత్ప్రేరకం వలె పనిచేయగలదన్న భావన ఉంది. అంతేకాక యువతీ యువకుల సశక్తీకరణ తో పాటు గా దేశాభివృద్ధి లో పాలుపంచుకోవడం లో సార్థకం కాగల అవకాశాల ను కూడా ఈ రోజ్ గార్ మేళా వారికి అందిస్తుందన్న భావన సైతం ఉంది.

నూతనంగా ఉద్యోగాల లో నియామకం జరిగిన వారు 'కర్మయోగి ప్రారంభ్' ద్వారా వారంతట వారు గా శిక్షణ ను పొందే అవకాశాన్ని కూడా దక్కించుకోనున్నారు. 'కర్మయోగి ప్రారంభ్' అనేది ఐజిఒటి కర్మయోగి పోర్టల్ (తిఊ ఐజీతీఎజీఎనీతి జూనీతీబిజీశ్రీ) కు చెందిన ఒక ఆన్ లైన్ మాడ్యూల్. ఈ పోర్టల్ లో 673 కి పైగా ఇ-లర్నింగ్ పాఠ్యక్రమాల ను 'ఎక్కడయినా ఏ డివైస్ నుండి అయినా' నేర్చుకొనే ఫార్మేట్ లో అందుబాటు లో కి తీసుకు రావడమైంది.

తప్పించుకు తిరుగుతున్న చిరుత చిక్కింది భక్తులు భయపడక్కర్లేదు!

తిరుపతి, ఆగష్టు 28:తిరుమల కాలిబాటలో భక్తులను భయాందోళనకు గురిచేస్తున్న చిరుతలను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఆపరేషన్ చిరుత ప్రోగ్రామ్‌లో భాగంగా ఇప్పటికే మూడు చిరుతలను బంధించగా.. నిన్న (ఆదివారం) రాత్రి నాలుగో చిరుతను కూడా పట్టుకున్నట్టు అధికారులు వెల్లడించారు. వారం రోజులుగా చిరుతలను ట్రాప్ చేసేందుకు అటవీశాఖ చేస్తున ప్రయత్నాలు సక్సెస్ అయ్యాయి. ఈ క్రమంలో ఫారెస్ట్? ఆఫీసర్లను ముప్పు తిప్పలు పెట్టిన చిరుత ఎట్టకేలకు బోనులోకి చిక్కింది. కాగా, ఇన్ని రోజులు ట్రాప్?లో చిక్కకుండా బోను వరకు వచ్చినట్టే వచ్చి తప్పించుకుంటూ వస్తున్నది ఈ చిరుత. వివిధ రకాల వ్యూహాలు పన్ని ఆ చిరుతను ట్రాప్ చేశారు. ఎట్టకేలకు నిన్న (ఆదివారం) రాత్రి 7వ మైలు వద్ద ట్రాప్ కి చిరుత చిక్కినట్టు తెలుస్తోంది.

ఎక్సైజ్ కోర్టులో ఏసీబీ దాడులు.. 90వేలు లంచం తీసుకున్న ఎపిపి, ఎక్సైజ్ కానిస్టేబుల్ అరెస్ట్

మచిలీపట్నం , ఆగష్టు 28: ర్వహించింది. ఎక్సైజ్ కేసుకు సంబంధించి బాధితుడు వద్ద నుంచి ఏపీపీ జరబాల విజయలక్ష్మి, ఎక్సయిజ్ కానిస్టేబుల్ బాల కృష్ణ లు రూ . 90 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఒకసారిగా దాడి చేసి పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని, నిందితుల ఇద్దరిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడిలో ఏ ఎస్ పి స్నేహిత, డీఎస్పీ లు శ్రీనివాస్,శరత్ లు పాల్గొన్నారు.

భారతదేశ చంద్రయాన్ మిషన్ సైన్స్ పరిశ్రమ రెండింటి విజయం-ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీ లో జరిగిన బి 20 సమ్మిట్ ఇండియా 2023 ను ఉద్దేశించి ప్రసంగించారు. బి 20 సమ్మిట్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విధానకర్తలు, వ్యాపార నాయకులు నిపుణులను బి 20 ఇండియా ప్రకటన గురించి చర్చించడానికి ఒకే వేదిక పైకి తీసుకువస్తుంది. బి 20 ఇండియా ప్రకటనలో జి 20 కి సమర్పించడానికి 54 సిఫార్సులు , 172 విధాన చర్యలు ఉన్నాయి.

ప్రధాన మంత్రి ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, ఆగస్ట్ 23న విజయవంతంగా చంద్రయాన్ మిషన్ ల్యాండ్ కావడం తో జరుగుతున్న సంబరాల గురించి ప్రస్తావించారు. భారతదేశ పండుగ సీజన్ ఈ సారి ముందే ప్రారంభం అయిందని సమాజం, వ్యాపారాలు పండుగ ఉత్సాహం లో ఉన్నాయని ఆయన అన్నారు. విజయవంతమైన లూనార్ మిషన్ లో ఇస్రో పాత్రను ప్రస్తావించిన ప్రధాన మంత్రి, చంద్రయాన్ అనేక భాగాలను ప్రైవేట్ రంగం , ఎంఎస్ ఎమ్ ఇ లు అందించినందున మిషన్ లో పరిశ్రమ పాత్రను గుర్తించామని అన్నారు."ఇది సైన్స్, పరిశ్రమ రెండింటి విజయం" అని ఆయన అన్నారు.

భారత్ తో పాటు యావత్ ప్రపంచం సంబరాలు చేసుకుంటోందని, ఈ వేడుక బాధ్యతా యుతమైన అంతరిక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం గురించి అని ఆయన అన్నారు. ఈ వేడుకలు నేటి బి 20 థీమ్ అయిన బాధ్యత, వేగవంతం, సృజనాత్మకత, సుస్థిరత , సమానత్వానికి సంబంధించినవని, ప్రధాన మంత్రి అన్నారు. ఇది మానవత్వానికి సంబంధించినదని, 'ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు' గురించి అని ఆయన అన్నారు.

బి20 థీమ్ 'ఆర్.ఎ.ఐ.ఎస్.ఇ. ' గురించి ప్రస్తావిస్తూ, ఇందులో ' ఐ' నృజనాత్మకతకు ప్రాతినిధ్యం వహించినప్పటికీ, సమ్మిళితత్వానికి సంబంధించిన మరో 'ఐ'ని తాను చిత్రీకరిస్తానని ప్రధాన మంత్రి అన్నారు. జి20లో శాశ్వత సభ్యత్వాలకు ఆఫ్రికా యూనియన్ ను ఆహ్వానించేటప్పుడు కూడా ఇదే దార్శనికతను వర్తింపజేశామని ఆయన తెలిపారు. బి20లో కూడా ఆఫ్రికా ఆర్థికాభివృద్ధిని ప్రధాన అంశంగా గుర్తించినట్లు ప్రధాన మంత్రి తెలిపారు. "ఈ వేదిక సమ్మిళిత విధానం ఈ సమూహంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని భారతదేశం విశ్వసిస్తోంది " అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఇక్కడ తీసుకున్న నిర్ణయాల విజయాలు ప్రపంచ ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడంలో, సుస్థిర వృద్ధిని నృష్టించడంలో ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయని ఆయన పేర్కొన్నారు.

శతాబ్దం లో ఒకసారి సంభవించిన విపత్తు అంటే కోవిడ్ -19 మహమ్మారి నుంచి నేర్చుకున్న పాఠాల గురించి శ్రీ మోదీ మాట్లాడుతూ, మన పెట్టుబడిలో ఎక్కువ భాగం 'పరస్పర విశ్వాసం' అవసరమని మహమ్మారి మనకు నేర్పిందని అన్నారు. మహమ్మారి పరస్పర విశ్వాసం అనే పునాదిని ఛిన్నాభిన్నం చేసినప్పుడు, భారతదేశం ఆత్మవిశ్వాసంతో, వినయంతో నిలబడి పరస్పర విశ్వాసం పతాకాన్ని ఎగురవేసిందని ప్రధాన మంత్రి అన్నారు. 150కి పైగా దేశాలకు భారత్ ఔషధాలను అందుబాటులో ఉంచిందని, ప్రపంచ ఫార్మసీగా తన హోదాను నిలుపుకుందని ప్రధాని అన్నారు. అదేవిధంగా కోట్లాది మంది ప్రాణాలను కాపాడేందుకు వ్యాక్సిన్ ఉత్పత్తిని పెంచినట్టు చెప్పారు. భారత దేశ ప్రజాస్వామిక విలువలు దాని చర్య లోను, దాని ప్రతిస్పందనలోను కనిపిస్తాయ ని ప్రధాన మంత్రి అన్నారు. భారత్ లోని 50కి పైగా నగరాల్లో జరిగిన జీ20 సమావేశాల్లో భారత ప్రజాస్వామ్య విలువలు కనిపించాయని అన్నారు.

ప్రపంచ వ్యాపార సముదాయానికి భారత దేశంతో భాగస్వామ్యం ఆకర్షణీయతను నొక్కి చెప్పిన ప్రధాన మంత్రి, భారత దేశ యువ టాలెంట్ పూల్ ను, దాని డిజిటల్ విప్లవాన్ని ప్రస్తావించారు. భారత్ తో మీ స్నేహం ఎంతగా బలపడితే ఇద్దరికీ అంత శ్రేయస్సు చేకూరుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

"వ్యాపారం సామర్థ్యాన్ని శ్రేయస్సుగా, అడ్డంకులను అవకాశాలుగా, ఆకాంక్షలను విజయాలుగా మార్చగలదు. చిన్నదైనా, పెద్దదైనా, గ్లోబల్ అయినా, లోకల్ అయినా వ్యాపారం ప్రతి ఒక్కరికీ పురోభివృద్ధిని అందిస్తుంది. అందువల్ల ప్రపంచ వృద్ధి భవిష్యత్తు వ్యాపార భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

కోవిడ్ 19 మహమ్మారి ప్రారంభంతో జీవితంలో సంభవించిన మార్పుల గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచ సరఫరా గొలుసులో అంతరాయాల కోలుకోలేని మార్పును ప్రధాన మంత్రి వివరించారు. ప్రపంచానికి అత్యంత అవసర సమయంలో ఉనికిని కోల్పోయిన ప్రపంచ సరఫరా గొలుసు సామర్థ్యాన్ని ప్రశ్నించిన ప్రధాన మంత్రి, నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అంతరాయాలకు భారతదేశ విధానమే పరిష్కారం అని స్పష్టం చేశారు. నేడు ప్రపంచంలో విశ్వసనీయమైన సరఫరా గొలుసును సృష్టించడంలో భారతదేశ స్థానాన్ని ఆయన ప్రముఖంగా తెలిపారు. ప్రపంచ వ్యాపారాల సహకారాలను నొక్కి చెప్పారు..

జి 20 దేశాల వ్యాపారాలలో బి 20 బలమైన వేదికగా అవతరించిందని సంతోషం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ, సుస్థిరతపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సుస్థిరత అనేది ఒక అవకాశం, వ్యాపార నమూనా కాబట్టి ప్రపంచ వ్యాపారం ముందుకు సాగాలని ఆయన కోరారు.

చిరుధాన్యాల ఉదాహరణను ఇవ్వడం ద్వారా ఆయన దీనిని వివరించారు, ఇది సూపర్ ఫుడ్, పర్యావరణ అనుకూలమైనది ,చిన్న రైతులకు మంచిది, ఆర్థిక ,జీవనశైలి రెండింటి కోణంలో విజయవంతమైన నమూనాగా మారిందని అన్నారు. సర్క్యులర్ ఎకానమీ, గ్రీన్ ఎనర్జీ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. అంతర్జాతీయ సౌర కూటమి వంటి దశల్లో ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్లే భారత్ విధానం కనిపిస్తుంది.

కరోనా అనంతర ప్రపంచంలో, ప్రతి వ్యక్తి తమ ఆరోగ్యం గురించి మరింత స్పృహ లోకి వచ్చారని, దాని ప్రభావం రోజువారీ కార్యకలాపాలలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి చర్యల వల్ల భవిష్యత్తులో ఎలాంటి ప్రభావం ఉంటుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నమ్మకానికి బలం చేకూర్చుతూ, వ్యాపారాలు , సమాజం, భూగోళం పట్ల ఒకే విధమైన విధానాన్ని కలిగి ఉండాలని , భూగోళం పై వారి నిర్ణయాల ప్రభావాన్ని విశ్లేషించాలని ప్రధాన మంత్రి అన్నారు.

భూగోళం బాగోగులు కూడా మన బాధ్యతేనని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. మిషన్ ఎల్ ఐ ఎఫ్ ఇ (లైఫ్) గురించి మాట్లాడుతూ, ప్రో ప్లానెట్ పీపుల్ సమూహం లేదా సమాజాలను నృష్టించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశం అని అన్నారు. జీవనశైలి, వ్యాపారాలు రెండూ అనుకూలంగా ఉంటే సగం సమస్యలు తగ్గుతాయని ఆయన చెప్పారు. పర్యావరణానికి అనుగుణంగా జీవితాన్ని, వ్యాపారాన్ని మార్చుకోవాలని అన్నారు. భారతదేశం వ్యాపారం కోసం గ్రీన్ క్రెడిట్ ఫ్రేమ్వర్క్ ను సిద్ధం చేయడం గురించి తెలియజేశారు, ఇది భూగోళం సానుకూల చర్యలకు ప్రాధాన్యత ఇస్తుంది. ప్రపంచ వ్యాపార దిగ్గజాలందరూ చేతులు కలిపి దీనిని ప్రపంచ ఉద్యమంగా మార్చాలని ప్రధాని కోరారు.

వ్యాపారానికి సంబంధించిన సంప్రదాయ విధానాన్ని పునఃపరిశీలించాలని ప్రధాని కోరారు. బ్రాండ్, సేల్స్ కు అతీతంగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. "ఒక వ్యాపారంగా, దీర్ఘకాలికంగా మనకు ప్రయోజనం చేకూర్చే పర్యావరణ వ్యవస్థను సృష్టించడంపై కూడా మనం దృష్టి పెట్టాలి. గత కొన్నేళ్లుగా భారత్ అమలు చేస్తున్న విధానాల వల్ల కేవలం ఐదేళ్లలో 13.5 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. వీళ్లే కొత్త వినియోగదారులు. ఈ నయా మధ్యతరగతి కూడా భారత వృద్ధికి ఊపునిస్తోంది. అంటే, పేదల కోసం ప్రభుత్వం చేస్తున్న పనుల నికర లబ్దిదారు మన మధ్యతరగతితో పాటు మన ఎంఎస్ఎంఈలు కూడా" అన్నారు.

స్వీయ కేంద్రీకృత విధానం ప్రతి ఒక్కరికీ హాని కలిగిస్తుంది కాబట్టి ఎక్కువ మంది ప్రజల కొనుగోలు శక్తిని మెరుగుపరచడంపై వ్యాపారాలు దృష్టి పెట్టాలని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. కీలకమైన భౌతిక, అరుదైన భూలోహాల్లో అసమాన లభ్యత, సార్వజనీన అవసరాన్ని ప్రస్తావిస్తూ, వాటిని కలిగి ఉన్నవారు వాటిని ప్రపంచ బాధ్యతగా చూడకపోతే, అది వలసవాదం కొత్త నమూనాను ప్రోత్సహిస్తుందని ప్రధాని అన్నారు. ఉత్పత్తిదారులు, వినియోగదారుల ప్రయోజనాల్లో సమతుల్యత ఉన్నప్పుడే లాభదాయకమైన మార్కెట్ ను కొనసాగించవచ్చని, ఇది దేశాలకు కూడా వర్తిస్తుందని ప్రధాన మంత్రి చెప్పారు. ఇతర దేశాలను కేవలం మార్కెట్ గా మాత్రమే చూడటం వల్ల ప్రయోజనం ఉండదని, ఉత్పత్తి దేశాలకు కూడా నష్టం జరుగుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అందరినీ సమాన భాగస్వాములను చేయడమే ముందున్న మార్గమని ఆయన ఉద్ఘాటించారు. ఈ వినియోగదారులు వ్యక్తులు లేదా దేశాలుగా ఉండేలా వ్యాపారాలను మరింత వినియోగదారు కేంద్రీకృతం చేయడంపై ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా హాజరైన వ్యాపార నాయకులను కోరారు.

వారి ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ఏటా ప్రచారం చేయాలని సూచించారు. "ప్రతి సంవత్సరం, వినియోగదారులు, వారి మార్కెట్ల శ్రేయస్సు కోసం తమను తాము తాకట్టు పెట్టడానికి ప్రపంచ వ్యాపారాలు కలిసి రాగలవా" అని ప్రధాన మంత్రి అడిగారు.

వినియోగదారుల ప్రయోజనాల గురించి మాట్లాడటానికి ఒక రోజును నిర్ణయించాలని శ్రీ మోదీ ప్రపంచ వ్యాపారాన్ని కోరారు. వినియోగదారుల హక్కుల గురించి మాట్లాడేటప్పుడు, వినియోగదారుల సంరక్షణ గురించి కూడా మనం గుర్తుంచుకోవాలి, ఎందుకంటే ఇది స్వయంచాలకంగా అనేక వినియోగదారుల హక్కుల సమన్వయాలను పరిష్కరిస్తుంది. అంతర్జాతీయ వినియోగదారుల సంరక్షణ దినోత్సవం కోసం ఒక వ్యవస్థ గురించి మనం ఖచ్చితంగా ఆలోచించాలి. ఇది వ్యాపారాలు, వినియోగదారుల మధ్య నమ్మకాన్ని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది" అని ప్రధాన మంత్రి అన్నారు. వినియోగదారులు ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలోని రిటైల్ వినియోగదారులకు మాత్రమే పరిమితం కాదని, ప్రపంచ వాణిజ్యం, ప్రపంచ వస్తువులు ,సేవల వినియోగదారులుగా ఉన్న దేశాలను కూడా ఆయన వివరించారు.

ప్రపంచ పారిశ్రామికవేత్తల ఉనికి పై ప్రధాన మంత్రి ముఖ్యమైన ప్రశ్నలను లేవనెత్తారు. ఈ ప్రశ్నలకు సమాధానాల ద్వారా వ్యాపారం, మానవాళి భవిష్యత్తు నిర్ణయించబడుతుందని అన్నారు. వీటికి సమాధానాలివ్వాలంటే పరస్పర సహకారం అవసరమని మోదీ అన్నారు. వాతావరణ మార్పులు, ఇంధన రంగ సంక్షోభం, ఆహార సరఫరా గొలుసు అసమతుల్యత, నీటి భద్రత, సైబర్ భద్రత వంటి అంశాలు వ్యాపారంపై పెద్ద ప్రభావాన్ని చూపుతాయని, దీనిని ఎదుర్కోవడానికి ప్రయత్నాలను పెంచాలని ఆయన నొక్కి చెప్పారు. 10-15 ఏళ్ల క్రితం ఎవరూ ఊహించని అంశాలను స్పృశిస్తూ, క్రిప్టోకరెన్సీలకు సంబంధించిన సవాళ్లను ఉదాహరణగా చెప్పారు. ఈ విషయంలో మరింత సమగ్ర విధానం అవసరాన్ని నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, భాగస్వాములందరి సమస్యలను పరిష్కరించగల ప్రపంచ ఫ్రేమ్ వర్క్ ను రూపొందించాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించి కూడా ఇదే విధమైన విధానం అవసరమని ఆయన అన్నారు. కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని, ఆసక్తిని ప్రస్తావిస్తూ, నైపుణ్యం , రీ-స్కిల్లింగ్ కు సంబంధించిన కొన్ని నైతిక పరిగణనలు , అల్గోరిథం పక్షపాతం, సమాజంపై దాని ప్రభావానికి సంబంధించిన ఆందోళనలపై ప్రధాన మంత్రి దృష్టి సారించారు. ఇలాంటి సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించుకోవాలన్నారు. ఎథికల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరించేలా చూడటానికి ప్రపంచ వ్యాపార వర్గాలు , ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది" అని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు .

దేశ రాజధాని ఢిల్లీ, ఏపీతో సహా పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాలు

న్యూ ఢిల్లీ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్); వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ విజృంభిస్తున్నది. దేశ రాజధాని ఢిల్లీ, ఏపీతో సహా పలు రాష్ట్రాల్లో డెంగీ జ్వరాలు నమోదవుతున్నాయి. డెంగ్యూ జ్వరం దోమల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధి. ప్రధానంగా ఈడిస్ దోమల ద్వారా వ్యాపిస్తుంది. డెంగ్యూ సోకిన సమయంలో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పి, దద్దుర్లు, ఫ్లూ వంటి లక్షణాలుంటాయి. తీవ్రమైన సందర్భాల్లో.. డెంగ్యూ హెమరేజిక్ జ్వరానికి దారితీస్తుంది. ఇది ప్రాణాంతక పరిస్థితిని తలెత్తుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో మిమ్మల్ని మీరు రక్షించుకునేందుకు ముందస్తుగా చర్యలు తీసుకోవడం కీలకం. అయితే, డెంగ్యూ నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకునేందుకు చిట్కాలు పాటిస్తే తమను తాము కాపాడుకున్న వారమవుతాం..

దోమలు వృద్ధికాకుండా చూసుకోండి..

డెంగ్యూ నుంచి మిమ్మల్ని మీరు నిరోధించుకోవడానికి కీలకమైంది. దోమల వృద్ధి చేయకుండా చూసుకోవాలి. దోమలు నిలకడగా ఉన్న నీటిలో సంతానోత్పత్తి చేస్తాయి. పూల కుండీలు, కుండీలు, బకెట్‌లు వంటి వాటిలో నీటిని నిల్వకాకుండా చూసుకోవాలి. అలాగే దోమల బెడదను తగ్గించకునేందుకు ఇంటి పరిసరాల్లో ఎలాంటి నీటి నిల్వకుండా చేసుకోవాలి.

మస్కిటో రిపెల్లెంట్స్ ఉపయోగించాలి..

దోమలను కుట్టకుండా దోమల వికర్షకాలను వినియోగించాలి. దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లిన సమయంలో వికర్షకాలను ఉపయోగించ

శాస్త్రవేత్తలకు అవసరమైన చంద్రుని వాతావరణం, నేల, ఖనిజాలు మొదలైన వాటి గురించి సమాచారాన్ని చంద్రయాన్-3 మిషన్ తొలిసారిగా భూమికి పంపే అవకాశం ఉంది- కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 28:భవిష్యత్తులో కీలకంగా మారే అంశాలపై పరిశోధనలు సాగించడానికి శాస్త్రవేత్తలకు అవసరమైన చంద్రుని వాతావరణం, నేల, ఖనిజాలు మొదలైన వాటి గురించి సమాచారాన్ని చంద్రయాన్-3 మిషన్ తొలిసారిగా భూమికి పంపే అవకాశం ఉందని కేంద్ర అంతరిక్ష వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు తెలిపారు. విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం మిషన్ లక్ష్యాల మేరకు పని చేస్తున్నాయని ఆయన వివరించారు.

ఒక మీడియా ఏజెన్సీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో చంద్ర ఉపరితల లక్షణాలు, ఉష్ణ లక్షణాలు, చంద్ర ఉపరితల మూలకాలు (రెగోలిత్), ఉపరితలం ప్లాస్మా పర్యావరణం తదితర అంశాలపై చంద్రయాన్-3 లో అమర్చిన పరికరాలు ప్రత్యేక దృష్టి పనిచేస్తాయని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు. భూకంప కార్యకలాపాలు, చంద్రుని ఉపరితలంపై ఉల్కల ప్రభావాన్ని కూడా అంచనా వేస్తుందన్నారు.

'ఇవన్నీ చంద్రుని సమీప-ఉపరితల వాతావరణంపై అన్వేషణ చేపట్టడానికి ప్రాథమిక అవగాహనకు రావడానికి, భవిష్యత్తులో చంద్రుని ఆవాస ప్రాంతాలు అభివృద్ధిని చేయడానికి చాలా అవసరం" అని కేంద్ర శాస్త్ర, సాంకేతిక, సిబ్బంది వ్యవహారాలు, పెన్షన్లు,ప్రజా ఫిర్యాదులు, అణుశాస్త్ర శాఖ సహాయ మంత్రి (పూర్తి స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

విక్రమ్ ల్యాండర్ లో సీస్మోమీటర్ (ఎఐూం), అష్టజీూఇ, లాంగ్ముయిర్ ప్రోబ్ (ఖీంఓఃఊం-ఒఖ) , లేజర్ రిట్రోరెఫ్లెక్టర్ అర్రే పరికరాలు, ప్రజ్ఞాన్ రోవర్ ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ (ంఖచీూ), లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోప్ (ఒఎఖూ) పరికరాలు ఉన్నాయని డాక్టరో జితేంద్ర సింగ్ వివరించారు.

" 2023 ఆగస్టు 24 నుంచి పని ప్రారంభించిన పరికరాలు మిషన్ ముగిసే వరకు నిరంతర కార్యకలాపాలు నిర్వహించే విధంగా రూపొందాయి" అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

చంద్రమండలంపై సంభవించే భూకంప కార్యకలాపాలు, చంద్రుని ఉపరితలంపై ప్రభావం చూపే ఉల్కల గురించి ఇన్స్ట్రుమెంట్ ఫర్ లూనార్ సీస్మిక్ యాక్టివిటీ (ఎఐూం) నిరంతర పరిశీలన చేస్తుంది. అధిక చంద్ర అక్షాంశాల వద్ద చంద్రుని ఉపరితలంపై ప్రకంపనలను అధ్యయనం చేయడానికి పంపిన మొట్టమొదటి సీస్మోమీటర్ ఎఐూం అని మంత్రి వెల్లడించారు.

"ఉల్కాపాతం, భూకంప కార్యకలాపాల వల్ల కలిగే ప్రమాదాలను గుర్తించడానికి పరిశోధనలు ఉపయోగపడతాయి. వీటి ఆధారంగా భవిష్యత్తు ఆవాసాల అభివృద్ధి కోసం కృషి జరుగుతుంది. " అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

ChaSTE (చంద్రాస్ సర్ఫేస్ థర్మో-ఫిజికల్ ఎక్స్‌పరిమెంట్) అనేది విక్రమ్ ల్యాండర్‌పై అమర్చబడిన మరో కీలక పరికరం అని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ChaSTEలో మార్చిన పది హై-ప్రెసిషన్ థర్మల్ సెన్సార్‌లు, ఉష్ణోగ్రత వైవిధ్యాలను అధ్యయనం చేయడానికి చంద్రుని పై మట్టిని తవ్వుతాయి. అష్టజీూఇ అనేది చంద్రుని ఉపరితలం మొదటి 10 సెం.మీ యొక్క థర్మో ఫిజికల్ లక్షణాలను అధ్యయనం చేసే మొట్టమొదటి ప్రయోగం అని మంత్రి తెలిపారు.

చంద్రుని ఉపరితలంపై చంద్రుని పగలు, రాత్రి సమయంలో గణనీయమైన ఉష్ణోగ్రత వైవిధ్యాలు సమోదవుతాయి. రాత్రి సమయంలో కనిష్ట ఉష్ణోగ్రతలు ౧-100 ? వరకు మధ్యాహ్న సమయంలో ౧100? వరకు ఉంటాయి. చంద్ర ఉపరితల మట్టి (సుమారు ది5-20 మీటర్ల మందం కలిగి ఉంటుంది) ఒక అద్భుతమైన ఇన్సులేటర్‌గా ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేశారు. . ఈ ఇన్సులేటింగ్ లక్షణం, గాలి లేకపోవడం వల్ల పై ఉపరితలం, లోపలి మధ్య చాలా ముఖ్యమైన ఉష్ణోగ్రత వ్యత్యాసం .ఉంటుందని అంచనా.

" తక్కువ సాంద్రత , అధిక థర్మల్ ఇన్సులేషన్ లక్షణాలు కలిగిన చంద్రుడి ఉపరితల భాగం (రెగోలిత్) భవిష్యత్ ఆవాసాలకు ఒక ప్రాథమిక నిర్మాణ సౌకర్యంగా ఉంటుంది. , అయితే విస్తృత శ్రేణి ఉష్ణోగ్రత వైవిధ్యాల అంచనా మనుగడకు కీలకం" అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

చంద్రుని ఉపరితల ప్లాస్మా, దాని సమయ వ్యత్యాసాల అధ్యయనం లాంగ్‌ముయిర్ ప్రోబ్ ద్వారా జరుగుతుంది. సూర్యుని ఎలివేషన్ కోణం తక్కువగా ఉండే అధిక చంద్ర అక్షాంశంలో సమీప-ఉపరితల ప్లాస్మా మరియు దాని రోజువారీ వైవిధ్యం అంశాలపై మొట్టమొదటి పరిశీలనను RAMBHA-LP చేపడుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

భవిష్యత్తులో మానవ సహిత మిషన్ కోసం చంద్రుడి ఉపరితల గట్టిదనాన్ని అంచనా వేయడానికి ఈ అధ్యనాలు ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.

ప్రగ్యాన్‌పై అమర్చిన ఆల్ఫా పార్టికల్ ఎక్స్-రే స్పెక్ట్రోమీటర్ (APXS) , లేజర్ ప్రేరిత బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోపీ (ఒఎఖూ), రోవర్ ట్రాక్‌లో స్టాప్ పాయింట్ల వద్ద (సుమారు 4.5 గంటలకు ఒకసారి) చంద్ర ఉపరితల మూలకాల కొలతలను చేస్తుంది. అధిక అక్షాంశాలలో చంద్రుడి ఉపరితల మూలక కూర్పుపై అధ్యయనంచేయడం ఇదే తొలిసారని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

"ఈ కొలతలు సంభావ్య ఉపరితల భూభాగ కూర్పు పై అవగాహన కలిగిస్తాయి, ఇది భవిష్యత్తులో స్వీయ-నిరంతర ఆవాస అభివృద్ధికి సహాయపడుతుంది" అని ఆయన చెప్పారు.

ల్యాండర్, రోవర్‌పై అమర్చిన పరికరాలతో పాటు, చంద్రయాన్-3 మిషన్ చంద్రుని ప్రొపల్షన్ కక్ష్యలో నివాసయోగ్యమైన ప్లానెట్ ఎర్త్ (షేప్) స్పెక్ట్రోపోలారిమెట్రీని అమర్చారు.

"భవిష్యత్తులో భూమి లాంటి ప్రాంతాలను గుర్తించడంలో ఇది సహాయపడుతుంది" అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు,. "ప్రాథమిక విశ్లేషణ, ఏకీకరణ తర్వాత సమాచారం విద్యార్థులకు, ప్రజలకు అందుబాటులో ఉంటుందని మంత్రి తెలిపారు.

14 ఎర్త్ డేస్‌తో సమానమైన ఒక చంద్ర రోజు పాటు పని చేసేలా ల్యాండర్, రోవర్ లను నిర్మించారని మంత్రి తెలిపారు. 14 రోజుల తర్వాత విక్రమ్, ప్రజ్ఞాన్ నిద్రాణ స్థితిలో ఉంటాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఒక మూన్ నైట్ లేదా 14 ఎర్త్ డేస్ తర్వాత తిరిగి పనిచేసే విధంగా ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తారని తెలిపారు. అత్యంత శీతల రాత్రి ఉష్ణోగ్రతల నుండి బయటపడి, మిగిలిన బ్యాటరీ మరియు వారి సోలార్ ప్యానెల్స్‌ని ఆన్ చేయడం ద్వారా ల్యాండర్, రోవర్ తిరిగి పని ప్రారంభించే విధంగా శాస్త్రవేత్తలు కృషి చేస్తారన్నారు.

7 పేలోడ్ (పరికరాలు)తో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఖూఒఎ) చీఒని ఉపయోగించి సెప్టెంబర్ మొదటి వారంలో ఆదిత్య-ఒ1 మిషన్‌ను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. ఆదిత్య ఒ1 అనేది సూర్యుని గురించి అధ్యయనం చేసే మొదటి అంతరిక్ష ఆధారిత భారతీయ మిషన్. అంతరిక్ష నౌకను భూమి నుండి 1.5 మిలియన్ కి మీ దూరంలో ఉన్న సూర్య-భూమి వ్యవస్థ లాగ్రాంజ్ పాయింట్ 1 (ఒ1) చుట్టూ ఒక శూన్య కక్ష్యలో ఉంచుతారు. . ఒ1 పాయింట్ చుట్టూ తిరిగే ఆర్బిట్‌లోఏర్పాటు చేసిన పరికరాలు అవాంతరాలు లేకుండా సూర్యుడిని నిరంతరం వీక్షించే ప్రధాన ప్రయోజనాన్ని కలిగి ఉంటుంది.

మొట్టమొదటి మానవ సహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ ఇస్రో చేపట్టనున్న అతిపెద్ద ప్రాజెక్టు అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.

" మానవ సహిత మిషన్ చేపట్టే ముందు ఇస్రో కనీసం రెండు మిషన్‌లను చేపడుతుంది. బహుశా సెప్టెంబరు లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో మొదటి మిషన్ చేపడతారు.ఖాళీ అంతరిక్ష నౌకను పంపుతాము. కొన్ని గంటలు ప్రయాణించిన తర్వాత నౌక తిరిగి వస్తుంది. ఎటువంటి నష్టం లేకుండా సురక్షితంగా తిరిగి నీటిలో దిగే విధంగా ఈ ప్రయోగం జరుగుతుంది. ప్రయోగం విజయవంతం అయితే వచ్చే ఏడాది వ్యోమ్ మిత్ర అనే రోబోను పంపి సామర్థ్యాన్ని పరీక్షించడానికి రెండు ప్రయోగాన్ని ఇస్రో నిర్వహిస్తుంది. రెండవప్రయోగం విజయవంతమైతే మానవ మిషన్ అయిన చివరి మిషన్‌ను పంపుతాము. ఇది బహుశా 2024 ద్వితీయార్థంలో జరిగే అవకాశం ఉంది. మొదట్లో 2022 లో ఈ ప్రయోగాన్ని నిర్వహించాలని భావించాము. అయితే, కోవిడ్ కారణంగా ఆలస్యమైంది, "అని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

ప్రధానమంత్రిగా శ్రీ నరేంద్ర మోదీ భాద్యతలు స్వీకరించిన తర్వాత మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగాలకు అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేయడం ప్రారంభమైంది అని తెలిపిన డాక్టర్ జితేంద్ర సింగ్ గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఈ దిశలో అభివృద్ధి సాధించామని అన్నారు.

"2013 సంవత్సరం వరకు సంవత్సరానికి సగటున దాదాపు 3 ప్రయోగాలతో 40 లాంచ్ వెహికల్ మిషన్‌లు అమలు జరిగాయి. ఈ సంఖ్య గత 9 సంవత్సరాలలో రెట్టింపు అయ్యింది. 53 లాంచ్ వెహికల్ మిషన్‌లతో సంవత్సరానికి సగటున 6 ప్రయోగాలు జరిగాయి" అని ఆయన అన్నారు, " 2013 వరకు ఇస్రో 35 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇది గత 9 సంవత్సరాల కాలంలో ఇస్రో 400 విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి పంపింది" అని మంత్రి తెలిపారు.

గత 9 సంవత్సరాల కాలంలో వ్యూహాత్మక, పౌర అవసరాలను తీర్చడానికి స్వంత ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ దేశంలో అభివృద్ధి అయింది అని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. అంతరిక్ష రంగ సంస్కరణలు ప్రారంభించిన శ్రీ నరేంద్ర మోదీ అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలకు ప్రవేశం కల్పించారు అని తెలిపిన మంత్రి సమగ్ర భారతీయ అంతరిక్ష విధానం 2023 విడుదల చేశామని అన్నారు.

అంతరిక్ష రంగంలో ప్రస్తుతం దాదాపు 200 స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని, 2014 తర్వాత మాత్రమే స్పేస్ సెక్టార్ స్టార్టప్‌ల ఆవిర్భావాన్ని దేశం చూడడం ప్రారంభించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అంతరిక్ష రంగ సంస్కరణలు అమలు జరిగిన తర్వాత మొట్టమొదటి భారతీయ ప్రైవేట్ ఉపగ్రహ ప్రయోగం ఇటీవల జరిగింది అని మంత్రి వివరించారు.

"అంతరిక్షానికి పరిమితి లేదు అని ప్రధానమంత్రి ప్రకటించిన విధంగా అంతరిక్షాన్ని చేరుకోగల సామర్థ్యం తనకు ఉందని భారతదేశం ఇప్పుడు నిస్సందేహంగా నిరూపించింది. విశ్వంలోని అన్వేషించని ప్రాంతాలను కనుగొనడానికి అంతరిక్షాన్ని దాటి భారతదేశం పరిశోధనలు నిర్వహిస్తోంది. "అని డాక్టర్ జితేంద్ర సింగ్ వ్యాఖ్యానించారు.

చంద్రయాన్-3 చంద్రుడిపై దిగుతున్న సమయంలో జరిగిన ప్రత్యక్ష ప్రసారాన్ని పెద్ద సంఖ్యలో తిలకించిన విద్యార్థులను, సామాన్య ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఇస్రో ఆధ్వర్యంలో వచ్చే నెలలో దేశవ్యాప్తంగా అవగాహన ప్రచార కార్యక్రమాలు జరుగుతాయని మంత్రి తెలిపారు.

చంద్రయాన్ ప్రత్యక్ష ప్రసారాన్ని ఒకేసారి 8 మిలియన్లకు పైగా ప్రజలు చూసారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. యూ ట్యూబ్ లో ఒకేసారి అత్యధిక సంఖ్యలో ప్రజలు చూసిన కార్యక్రమంగా చంద్రయాన్ ప్రతీక్ష ప్రసారం రికార్డు సృష్టించిందని మంత్రి తెలిపారు. ప్రపంచ కప్ 2022 క్వార్టర్ ఫైనల్స్‌లో బ్రెజిల్ , దక్షిణ కొరియా మధ్య జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్ ను 6.1 మిలియన్ల మంది చూశారు. . చంద్రయాన్-3 ల్యాండింగ్‌ను దాదాపు 70 మిలియన్ల మంది వీక్షకులు వీక్షించారు.అని మంత్రి తెలిపారు. ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడంతో వీక్షించిన ప్రజల సంఖ్య మరింత ఎక్కువగా ఉందని అన్నారు. అవగాహన ప్రచారం సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభమవుతుంది. స్పేస్ స్టార్టప్‌లు, టెక్ పార్టనర్ కంపెనీలపై దృష్టి సారించి ఫ్లాష్‌మాబ్‌లు, మెగా టౌన్ హాల్స్, క్విజ్ పోటీలు, ఉత్తమ సెల్ఫీలతో సహా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

జపాన్ చేపట్టిన మూన్ ల్యాండర్ రాకెట్ ప్రయోగం వాయిదా

టోక్యో ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్) జాబిల్లి ఉపరితలంపై ల్యాండర్‌ను సాఫ్ట్ ల్యాండ్ చేయడమే లక్ష్యంగా జపాన్ చేపట్టిన మూన్ ల్యాండర్ రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. కగోషిమా ప్రిఫెక్చర్‌లోని జాక్సా టనేగషిమా స్పేస్ సెంటర్‌లో ఉన్న యోషినోబు లాంచ్ కాంప్లెక్స్ నుంచి సోమవారం ఉదయం 9.26 గంటలకు హెచ్2-ఏ (ఊ2-ం) రాకెట్‌ను ప్రయోగించాల్సి ఉన్నది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయోగాన్ని వాయిదావేస్తున్నట్లు జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ జాక్సా వెల్లడించింది. కాగా, ఈ ప్రయోగం పోస్ట్‌పోన్ కావడం ఇది మూడోసారి. నాసా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ సహకారంతో చంద్రునిపై పరిశోధనలు జరపడానికి స్మార్ట్ ల్యాండర్ లేదా స్లిమ్, లూనార్ ప్రోబ్‌ను జపాన్ అభివృద్ధి చేసింది. మిషన్ విజయవంతమైతే చంద్రునిపై ల్యాండర్‌ను సాఫ్ట్ లాండ్ చేసిన ఐదో దేశంగా జపాన్ అవతరించనుంది. అయితే ప్రయోగించిన 3-4 నెలల తర్వాత ఈ స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి కక్ష్యలోకి చేరనుంది. కాగా, చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్ చంద్రుని దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా అడుగుపెట్టిన విషయం తెలిసిందే.

డిసెంబర్‌లోనే సార్వత్రిక ఎన్నికలు -మమతా బెనర్జీ

కోల్‌కతా, ఆగష్టు 28: సార్వత్రిక ఎన్నికలు ఈ ఏడాది డిసెంబర్‌లో వచ్చినా ఆశ్చర్యం లేదన్నారు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. . ఇప్పటికే ప్రచారం కోసం అన్ని హెలికాప్టర్లను కాషాయ పార్టీ ముందస్తుగా బుక్ చేసుకొందన్నారు. టీఎంసీ యువజన విభాగం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆమె మూడోసారి బీజెపి అధికారంలోకి వస్తే 'నిరంకుశ పాలనే'నని ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్‌లో సీపీఎం పాలనకు ముగింపు పలికాం. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని తప్పకుండా ఓడిస్తాం. ఇప్పటికే అన్ని వర్గాల్లో చీలిక తెచ్చే ప్రయత్నం ఆ పార్టీ చేస్తోంది. మరోసారి అధికారం చేపడితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఇక అక్కడి గవర్నర్ తీరుపై మండిపడ్డ ఆమె.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వంతో సవాలుకు దిగవద్దని సూచించారు.. గవర్నర్ పదవి అంటే తనకు గౌరవం ఉన్నప్పటికీ.. ఆయన తీరు మాత్రం బాగాలేదన్నారు. ఇక ఇటీవల జాదవ్‌పుర్ యూనివర్సిటీలో చోటుచేసుకున్న వివాదంపైనా స్పందించిన మమతా 'గోలీ మారో' అంటూ నినాదాలు చేసిన వారిని అరెస్టు చేస్తామన్నారు. ఇందులో ఎటువంటి మినహాయింపు లేదని తేల్చిచెప్పారు..

మంత్రి వేముల సమక్షంలో.. బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్, ఆగష్టు 28:కసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వేల్పూర్ మండలం పడగల్, హనుమాన్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. మండల బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, హనుమాన్ నగర్ సర్పంచి అల్లెపు ముత్తేమ్మ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పడగల్, హనుమాన్ నగర్ గ్రామాల సర్పంచి ద్యవతి వర్షిణి, సర్పంచి పల్లపు ముత్తేమ్మ, ఉప సర్పంచ్ లు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూత్రాల మహేష్ పాల్గొన్నారు.

ఈజిప్టులోని కైరో వైమానిక స్థావరంలో 'ఎక్సర్‌సైజ్ బ్రైట్ స్టార్-23' విన్యాసాల్లో పాల్గొంటున్న భారత వైమానిక దళం

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ఈ నెల 27వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఈజిప్టులోని కైరో (పశ్చిమ) వైమానిక స్థావరంలో 'ఎక్సర్‌సైజ్ బ్రైట్ స్టార్-23' పేరిట నిర్వహిస్తున్న ద్వైవార్షిక బహుపాక్షిక త్రివిధ దళాల విన్యాసాల్లో పాల్గొనడానికి భారత వైమానిక దళం (ఐఏఎఫ్) బృందం ఈ రోజు బయలుదేరింది.

అమెరికా, సౌదీ అరేబియా, గ్రీస్, ఖతార్ సాయుధ దళాలు పాల్గొనే 'ఎక్సర్‌సైజ్ బ్రైట్ స్టార్-23'లో ఐఏఎఫ్ పాల్గొనడం ఇదే తొలిసారి. భారత వైమానిక దళంలో ఐదు మిగ్-29, రెండు ఐఎల్-78, రెండు సి-130, రెండు సి-17 విమానాలు ఉన్నాయి. ఐఏఎఫ్ గరుడ్ స్పెషల్ ఫోర్సెస్‌తో పాటు 28, 77, 78, 81 స్క్వాడ్రన్‌ల సిబ్బంది ఈ విన్యాసాల్లో పాల్గొంటారు. ఐఏఎఫ్ రవాణా విమానం భారత సైన్యానికి చెందిన సుమారు 150 మంది సిబ్బందిని కైరోకు తీసుకెళ్లింది.

ఉమ్మడి ఆపరేషన్ల కోసం ప్రణాళిక రచించి, అమలు చేయడం ఈ విన్యాసాల లక్ష్యం. భారత సరిహద్దుల అవతల బంధాలు ఏర్పడడమే కాకుండా, సభ్య దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాల బలోపేతానికి ఈ విన్యాసాలు మార్గం సుగమం చేస్తాయి. విన్యాసాల కోసం విదేశీ గగనంలో ఎగురుతున్న ఐఏఎఫ్ విమానాలు దౌత్యవేత్తల కంటే తక్కువేమీ కాదు.

భారతదేశం, ఈజిప్ట్ మధ్య గాఢమైన బంధం, సహకారం ఉన్నాయి. రెండు దేశాలు కలిసి 1960ల్లో ఏరో-ఇంజిన్, విమానాల అభివృద్ధిని చేపట్టాయి. ఈజిప్ట్ పైలట్‌లకు భారతీయ సిబ్బంది శిక్షణ కూడా ఇచ్చారు. రెండు దేశాల వైమానిక దళాధిపతుల పరస్పర పర్యటనలతో పాటు, భారత రక్షణ మంత్రి, ప్రధాన మంత్రి ఇటీవల ఈజిప్టు సందర్శనలతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడ్డాయి. రెండు దేశాలు కలిసి ఏటా విన్యాసాలు నిర్వహిస్తూ ఉమ్మడి శిక్షణను కూడా పెంచుకున్నాయి.

బీసీ సబ్బండ వర్గాల నేత నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఉండి గెలిపించుకు తీరుతాం

-అన్ని కుల సంఘాలు ఏకతాటికి మద్దతు ప్రకటించే దిశగా కదలి రావాలని పిలుపునిచ్చిన బొల్లారం,నల్తూరు సంఘాలు.

సంగారెడ్డి ఆగస్ట్ 28 (నేటి నిజం ప్రతినిధి) పటాన్చెరువు నియోజవర్గం బొల్లారం మున్సిపాలిటీకి చెందిన మాజీ సర్పంచ్ మన్నె స్వామి ముదిరాజ్, నల్తూర్ గ్రామపంచాయతీ కొర్లకుంట ముదిరాజ్ సంఘల ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మానం చేసి చిట్కుల్ గ్రామంలో నీలం మధు ముదిరాజ్ ను కలిసి సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలపడం జరిగింది. పార్టీలకతీతంగా ముదిరాజులందరూ, సబ్బండ వర్గాలు ఒకేతాటి పైకి వచ్చి గెలిపించుకుంటామని వారు తెలిపారు. నీలం మధు ముదిరాజ్ ఏ పార్టీ నుంచి పోటీ చేసినా బీసీ సబ్బండ వర్గాల నేతగా పూర్తి మద్దతు అందజేసి గెలిపించి అసెంబ్లీకి పంపుతామని వారు తెలిపారు,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ లు, అన్ని కుల సంఘాలు కూడా నీలం మధు ముదిరాజ్ కు పూర్తిస్థాయి మద్దతు గ్రామ గ్రామాన లభిస్తుందన్నారు, చిట్కుల్ గ్రామం నుంచి ప్రారంభమై నిన్న జిన్నారం, నేడు బొల్లారం మున్సిపాలిటీ, నల్తూర్ నుంచి బీసీ వర్గాలు ఏకగ్రీవ తీర్మానాలతో పూర్తిస్థాయి మద్దతు లభిస్తుందన్నారు.ఎక్కడికి వెళ్ళినా ప్రేమతో ఆప్యాయతతో పలకరించి మీ వెంటే ఉంటామని మిమ్మల్ని గెలిపించుకుంటామని చెబుతున్నామని వారు తెలిపారు. ఇది ఒక గ్రామం మున్సిపాలిటీలకే పరిమితం కాకుండా జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే వరకూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి మద్దతుగా నిలుస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె రాములు, తలారి కృష్ణ,రవీందర్,రమేష్, చెన్నయ్య, నారబోయిన శ్రీనివాస్, మహేష్,శ్రీశైలం, పర్వతాలు, గోపాల్, సంతయ్య, నాగేష్,సుధాకర్,రాజు,నర్సింలు,స్వామి, నరసింహ,శ్రీనివాస్,వెంకటేశ్,సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కొత్త వేరియంట్లతో ముంచుకొస్తున్న ప్రమాదం

న్యూ డిల్లీ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కొవిడ్ కొత్త వేరియంట్లతో ప్రమాదం ముంచుకొస్తున్నది. 55పైగా దేశాల్లో ఎరిస్ కొవిడ్ కేసులు నమోదైనట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ (చిఉూ) ఈ వైరస్‌ను 'వేరియంట్ అండర్ మానిటరింగ్'గా వర్గీకరించింది. కొత్త రూపాంతరాల్లో అదనపు ఉత్పరివర్తనాలు కనిపిస్తున్నాయని, అవి ఇన్ఫెక్షన్‌ను పెంచుతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. టీకా తీసుకొని, గతంలో కొవిడ్ బారినపడి కోలుకున్న వారికి సైతం ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వేగంగా ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భారత్‌లో ప్రభావం ఎంత మేరకు ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మిగిలింది. కొత్త వేరియంట్లు బీఏ.2.86, ఈజీ.5.1 వేరియంట్లతో భారత్‌కు ఎలాంటి ముప్పు ఉండదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ గతంలోనూ భారత్‌లో కనిపించింది. అయితే, దీంతో కేసుల పెరుగుదల, తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం లేదని నిపుణులు చెబుతున్నారు.

రెండు కొత్త వేరియంట్ కేసుల పెరుగుదల..

కరోనా కొత్త వేరియంట్ బీఏ.2.86 ఒమిక్రాన్0ళి వేరియంట్ నుంచి పుట్టుకువచ్చిన రూపాంతరం కావచ్చని పేర్కొంటు. ఇజ్రాయెల్, డెన్మార్క్, యూకే, యూఎస్‌లలో ఈ వేరియంట్ కారణంగా వేగంగా కేసులు పెరుగుతున్నాయి. అదే సమయంలో ఈజీ.5.1 ఏరిస్ వేరియంట్ కేసులు ఇప్పటి వరకు 55 కంటే ఎక్కువ దేశాల్లో రికార్డయ్యాయి. ఈ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ వేగంగా పెరిగే ప్రమాదం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఏరిస్ వేరియంట్ ఇన్ఫెక్టివిటీ పరంగా మరింత తీవ్రంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ దీని కారణంగా వ్యాధితీవ్రతలో గణనీయమైన తేడా కనిపించలేదని.. ఈ రెండు వేరియంట్లతో ఆందోళన పడాల్సిన పని లేదని చెబుతున్నారు.

భారత్‌కు ప్రమాదం ఎంత?

భారత్‌లో కరోనా పూర్తిగా ప్రస్తుతం చాలా నియంత్రణలో ఉన్నది. గత 24 గంటల్లో దాదాపు 60 మందికి వైరస్ సోకింది. భారతదేశంలో ః0.2.86 వేరియంట్ ప్రమాదం ఎక్కువగా లేదు. ఒమిక్రాన్ సుమారు 20నెలలుగా ఉండగా.. ఇన్ఫెక్షన్ విషయంలో గణనీయంగా మార్పు లేదు. ఈ పరిస్థితుల్లో కొత్త వేరియంట్లు ఏదైనా తీవ్రమైన ముప్పును కలిగించే అవకాశాలు చాలా తక్కువ అని నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో పెద్ద సంఖ్యలో జనం ఒమిక్రాన్ బారినపడ్డారు. కాబట్టి కొత్త వేరియంట్ల నుంచి వ్యాధి తీవ్రత ప్రమాదం పెంచే అవకాశాలు తక్కువని పేర్కొన్నారు.

కొత్త వేరియంట్లే లక్ష్యంగా వ్యాక్సిన్ల తయారీ..

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త వేరియంట్‌ల బెదిరింపుల దృష్ట్యా, దాన్ని లక్ష్యంగా చేసుకుని కొత్త వ్యాక్సిన్‌లను తయారు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సెప్టెంబర్ చివరి నాటికి కొత్త వ్యాక్సిన్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఇంకా ఎఫ్‌డీఏ వాటిని ధ్రువీకరించలేదు. చాలా మందికి చివరి కొవిడ్ డోసు వేసి ఆరు నుంచి 8 నెలలు కావొస్తుండగా.. దాంతో రోగ

మరోసారి దీవిస్తాం.. మరింత అభివృద్ధి చేయండి.. సభాపతికి నీరాజనాలు

నిజామాబాద్, ఆగష్టు 28:బాన్సువాడ నియోజకవర్గంలోని కోటగిరి మండల గ్రామంలో సోమవారం సభాపతి పలు కార్యక్రమాలను చేపట్టారు. గ్రామానికి విచ్చేసిన సభాపతికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి మంగళ హారతులతో దీవెనలు పలికారు. రాబోయే ఎన్నికల్లో తమ గ్రామ దీవెనలు ఏకపక్షంగా మీకే ఉంటాయని తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటూ ఎత్తొండ గ్రామస్తులు ముక్తకంఠంతో నినాదాలు చేశారు. గతంలో గ్రామంలో ప్రజలు ఎన్నో సమస్యలతో సతమతం అవుతూ ఉండేవారని, ప్రస్తుతం కోటగిరి మండలం సుభిక్షంగా ఉందని ప్రజలు వేళ తాళాలతో పోచారానికి అభినందనల వర్షం కురిపించారు.

ఆదరించండి.. నా ప్రాణం ఉన్నంత వరకు అభివృద్ధే లక్ష్యం.. పోచారం :

40ఏళ్ల క్రితం తాను రాజకీయ ప్రస్థానం చేశానని, ఆనాటి నుండి నేటి వరకు అభివృద్ధే తాను లక్ష్యంగా ఎంచుకొని ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ సంక్షేమ పథకాల అమలుతో పాటు బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిపిస్తున్నానని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించండి తన ప్రాణం ఉన్నంత వరకు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం తన శాయాశక్తులా కృషి చేస్తానని సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మన రాష్ట్రం దేశంలోనే అభివృద్ధిలో నంబర్ వన్ స్థానంలో ఉందని, సంక్షేమ పథకాల అమల్లో ప్రపంచంలోనే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరు మారువోగుతుందని సభాపతి అన్నారు. ఉద్యమించి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్న ఉద్యమ సారథి తన ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించడంతో తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడంతో పాటు రాష్ట్ర పేరు ప్రఖ్యాతలను ఇనుమడింప చేశారని సభాపతి కొని ఆడారు. ఎన్నికల తరుణంలో ఎన్నో పార్టీలు, ఎంతో మంది నాయకులు ప్రజలకు మేమేదో చేస్తామంటూ మోసం చేసే ప్రకటన చేస్తున్నారని ప్రజలు కూడా ఆలోచన చేసి రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును పరిశీలన చేసుకొని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్ లు చేసే మోసాలకు ప్రజలు బలి కావద్దని హితవు పలికారు. తాను ఏనాడు ఎన్నికల్లో రాజకీయ పార్టీలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు చేయలేదన్నారు. నియోజకవర్గంలో పేదలందరికీ ఇళ్ళు నిర్మింపజేయడమే తన లక్ష్యమన్నారు. ఇప్పటికే మన నియోజకవర్గానికి 14వేల పైచిలుకు ఇల్లు మంజూరు కావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో తన నియోజ కవర్గంలో నిరుపేదల అందరికీ గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తాను ఎన్నికలను ఏనాడు దృష్టిలో పెట్టుకోనని, ప్రతినిత్యం హైదరాబాదులో ఉన్న ప్రజలు శ్రేయస్సు కోరే పనిలో ఉంటానని బాన్సువాడలో ఉంటే ఒక్కరోజు కూడా తాను ఇంటి వద్ద ఉండే ఆలోచన రాదని, గ్రామాల్లో ప్రతినిత్యం తిరగడం, ప్రజా సమస్యలు తెలుసుకోవడం, పరిష్కరించడమే తన అంతిమ లక్ష్యమన్నారు. తొండ నుండి కోటగిరికి రెండు కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభవ ఎవుతాయని తెలిపారు. ధాన్యం కొను గోలు కేంద్రాలు రాష్ట్రంలో 7500 కాం టాలు పెట్టి రైతులకు ఇబ్బందులు కల గకుండా రైతు పండించిన ప్రతి ధా న్యం గింజను కొనుగోలు చేయడం తో పాటు రైతుకు 15 రోజుల్లోపు డబ్బు చెల్లింపు కూడా చేయడం జరిగి ంద న్నారు. గ్రామంలో 11కోట్ల రూపా యలతో అభివృద్ధి పనులకు కేటాయిం చడం జరిగిందని సభాపతి వివరించారు.

స్వదేశీ పరిజ్ఞానంతో.. సెప్టెంబర్ 2న నింగిలోకి ఆదిత్య ఎల్-1 మిషన్..!

బెంగళూర్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);చంద్రయాన్-3 ప్రయోగ విజయవంతమైన తర్వాత భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఉత్సాహంతో మరికొన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపట్టనున్నది. సెప్టెంబర్ 2న ఈ ప్రయోగం చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఈ మిషన్ ద్వారా సూర్యుడి కరోనాపై పరిశోధనలు జరుపనున్నది. సూర్యుడి పుట్టుక, అక్కడి పరిస్థితులను గుట్టు విప్పేందుకు ఆదిత్య ఎల్-1 ప్రయోగం చేపడుతుండగా.. ఈ శాటిలైట్‌ను భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాంగ్రేజ్ పాయింట్-1 వద్ద కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది. ఉపగ్రహం ద్వారా అతి దగ్గర నుంచి సౌర వ్యవస్థపై నిఘా పెట్టి.. సౌర తుఫానులు, సూర్యుడి పుట్టుక, అక్కడి వాతావరణం, పరిస్థితులపై అధ్యయనం చేయనున్నది.ఇందు కోసం ఏడు పేలోడ్స్‌ను తీసుకెళ్లనున్నది. ఫోటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, సూర్యుడి బయటి పొర (కరోనా)పై అధ్యయనంలో చేయడంలో ఉపయోగపడనున్నాయి. ఆదిత్య ఎల్-1 పూర్తిగా స్వదేశీ టెక్నాలజీతో చేపడుతున్నది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిటూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఎఐఒ), పుణె ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ ఈ మిషన్ కోసం పేలోడ్స్‌ను అభివృద్ధి చేశాయి. ప్రయోగం కోసం రెండువారాల కిందటే పేలోడ్స్ ఏపీ శ్రీహరికోట లోని ఇస్రో స్పేస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. వచ్చే నెల 2న ప్రయోగం జరిగే అవకాశం ఉందని ఇస్రో వర్గాలు తెలిపాయి.

దళితుల ఓటు బ్యాంకే తన విజయానికి శ్రీరామ రక్ష

-భారాస కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ. కృష్ణయ్య

హైదరాబాద్ ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అన్ని వర్గాలతో పాటు దళితుల సంపూర్ణ మద్దతుతో కార్వాన్ ఎమ్మెల్యేగా తాను విజయం సాధించడం ఖాయమని భారాస పార్టీ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎ. కృష్ణయ్య (మిత్రకృష్ణ) దీమా వ్యక్తం చేశారు. జియాగూడ ఇందిరానగర్ కు చెందిన అదిజాంబవ సంక్షేమ సంఘం, ఇందిరానగర్ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్. రఘునాథ్, టి.యాదయ్య, ఎమ్ కిషన్, జి.చెన్నయ్య ఎమ్. బాలకృష్ణ, ఎస్. అనిల్కుమార్, సి. వెంకటేశ్, ఎమ్. సత్యనారాయణ, ఎమ్ వెంకటేశ్ తదితరుల బృందంతో పాటు వలు దళిత సంఘాల ప్రతినిధులు కలిసి మిత్రకృష్ణకు శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్వార్ అసెంబ్లీ సెగ్మెంట్లో బారాస పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దళితుడైన మిత్రకృష్ణకు టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం కార్వాన్లోని దళితుల ఆత్మగౌరవాన్ని మరింత ఇనుమడింపజేసిందని ఆనందం వ్యక్తం చేశారు. మిత్రకృష్ణను ఎమ్మెల్యేగా అభిండ మెజార్టితో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్లో దాదాపు 7వేలకు పైగానే దళితుల ఓటు బ్యాంకు ఉందని, ఆ ఓటే తన విజయానికి శ్రీరామరక్షగా విలువనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే మరిన్ని దళిత సంఘాల ప్రతినిధుల మద్దతు కోరనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బారాస యువనేత అభిషేక్, ఉమేష్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ పారామిలటరీ, ఇతర ప్రభుత్వ క్యాంటీన్లలో పనిచేస్తున్న 200 మందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగష్టు 28:మిల్లెట్ ఆధారిత వంటకాలపై దృష్టి సారిస్తూ, వివిధ పారామిలటరీ, ఇతర ప్రభుత్వ క్యాంటీన్‌లలో పనిచేస్తున్న 200 మందికి పైగా చెఫ్‌లు/వంట వారి కోసం వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ లీనమయ్యే రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ రోజు నుండి ప్రారంభమయ్యే శిక్షణా కార్యక్రమం, పాల్గొనే చెఫ్‌లను వారి సంబంధిత మెనూలలో సరళమైన ఇంకా పోషకమైన మిల్లెట్ ఆధారిత వస్తువులను చేర్చడానికి ప్రోత్సహించడం, విస్తృతంగా మిల్లెట్ల వినియోగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది పాల్గొనేవారికి సాధారణ స్నాక్స్, ఆరోగ్యకరమైన భోజనం వరకు వివిధ రకాల మిల్లెట్ ఆధారిత వంటకాలను పరిచయం చేస్తుంది. వారు పని చేసే సంబంధిత క్యాంటీన్లలో వాటిని చేర్చడానికి వారిని ప్రోత్సహిస్తుంది.

అదనపు కార్యదర్శుల శ్రీ ఫైజ్ అహ్మద్ కిద్వాయ్, శ్రీమతి. మణిందర్ కౌర్ ద్వివేది, జాయింట్ సెక్రటరీ (పంటలు) శ్రీమతి. శుభా ఠాకూర్, ఇతర అధికారులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పాల్గొనేవారిని వారి రోజువారీ ఆహారంలో మిల్లెట్‌ను స్వీకరించాలని, వినియోగదారు, సాగు వాతావరణ ప్రయోజనాల కోసం దేశం 'మిల్లెట్ ఉద్యమం'లో చేరాలని ప్రోత్సహించారు.

అస్సాం రైఫిల్స్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్), సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్), ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ అనే పారామిలిటరీ దళాలతో పని చేస్తున్న 200 మందికి పైగా చెఫ్‌లు, కుక్‌లకు పాక శిక్షణ సెషన్ నిర్వహిస్తున్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్, సశస్త్ర సీమ బల్, వివిధ ప్రభుత్వ క్యాంటీన్‌లను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఐఐహెచ్ఎం), పుస, వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ , వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహిస్తోంది.

శ్రీ కె.కె. పంత్, ప్రిన్సిపాల్, ఐహెచ్ఎం స్వాగతం పలికారు. పారామిలటరీ బలగాల సంపూర్ణ పోషకాహార అవసరాలను తీర్చడంలో చిరు ధాన్యాల పాత్రను నొక్కిచెప్పారు. ఈ శిక్షణ ప్రతిరోజూ 100 మందికి పైగా పాల్గొనే విధంగా రూపొందించారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) అన్ని బలగాల భోజనంలో మిల్లెట్స్ (శ్రీ అన్న)ని ప్రవేశపెట్టడానికి తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం తర్వాత, శిక్షణా సెషన్ భారతదేశ మొత్తం 'మిల్లెట్ ఉద్యమం'ని మరింత విస్తృతం చేస్తుంది. భోజనంలో 30% మిల్లెట్‌లను ప్రవేశపెట్టాలని ఎంహెచ్ఏ తీసుకున్న నిర్ణయం పారామిలటరీ సిబ్బందికి, వారి శారీరక శ్రమతో కూడిన దినచర్యకు సహాయపడే శక్తి-దట్టమైన ఆహార ఎంపికగా మిల్లెట్‌లను విజేతగా నిలిపింది. మిల్లెట్‌లను సమిష్టిగా 'సూపర్‌ఫుడ్'గా పరిగణిస్తారు, ఫైబర్, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, మానవ ఆరోగ్యానికి కీలకమైన ఇతర ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. పారామిలిటరీ బలగాల నుండి చెఫ్‌లు/వంట వారి భాగస్వామ్యం వారి ఆహారంలో సాధారణ, ఆరోగ్యకరమైన, రుచికరమైన భాగం అయ్యేలా చేస్తుంది.

ఇందులో పాల్గొనేవారు బజ్రా బిసి బెల్లె భాత్, ఫాక్స్‌టైల్ మిల్లెట్ పూరీ, ప్రోసో మిల్లెట్ కోఫ్తా కర్రీ, బ్రౌన్ టాప్ మిల్లెట్ పులావ్ మరియు రాగి హల్వాతో సహా అనేక ఆసక్తికరమైన వంటకాలను నేర్చుకున్నారు. శిక్షణకు ఎఫ్‌పిఓలు కూడా హాజరవుతున్నారు, వారి వివిధ మిల్లెట్ ఆధారిత రెడీ-టు-కుక్, రెడీ-టు-ఈట్ వస్తువుల నమూనాలను ప్రదర్శించారు. ఇది ఒక వంటగది పదార్థంగా మిల్లెట్ బహుముఖ ప్రజ్ఞను వాటిని పాక ఉపయోగంలో ఉంచే మార్గాలను మరింత బహిర్గతం చేస్తుంది.

రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ చేపట్టిన అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం (ఐవైఎం)గా 2023ని జరుపుకునే క్రమంలో కొనసాగుతున్న ఈవెంట్‌ల శ్రేణిలో ఈ శిక్షణ ఒక భాగం. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో కూడా మిల్లెట్లు కనీస జోక్యంతో వృద్ధి చెందుతాయి, వీటిని సంప్రదాయ పంటలకు నమ్మదగిన 'వాతావరణ అనుకూలమైన' ప్రత్యామ్నాయంగా మారుస్తుంది. దేశంలో మిల్లెట్ల వినియోగాన్ని ప్రోత్సహించడానికి భారతదేశం ప్రయత్నిస్తోంది, దానిని ప్రజల సాధారణ ఆహారంతో అనుసంధానిస్తుంది.

విజిలెన్స్ తనిఖీలలో రూ.75లక్షల విలువైన విదేశీ సిగరెట్లు పట్టివేత

అమరావతి, ఆగష్టు 28:విజయవాడ క్రైం ప్రభ న్యూస్ ? విజయవాడలో అర్ధరాత్రి విజిలెన్స్ అధికారులు నిర్వహించిన విస్తృత తనిఖీలో భారీగా విదేశీ సిగరెట్లు పట్టుబడ్డాయి.. నగరంలోని రామవరప్పాడు రింగ్ వద్ద అక్రమంగా తరలిస్తున్న విదేశీ సిగరెట్లు ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బీహార్ నుంచి కంటైనర్ లో విజయవాడకి అక్రమంగా తరలిస్తున్న 90 లక్షల విలువ చేసే 75 బాక్సుల విదేశీ సిగరెట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు.

అధికారుల కంటపడకుండా కంటైనర్ కు ఎస్కార్ట్ ఏర్పాటు చేసుకుని మరి విదేశీ సిగరెట్లు దొంగతనంగా రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. విజిలెన్స్ తనిఖీలు జరుగుతూ ఉండటంతో ప్రధాన నిందితుడు కారు వదిలి పరారయ్యారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి- అదనపు కలెక్టర్

మెదక్, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి):ప్రజావాణిలో అందిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ డి ఆర్ ఓ నగేష్ తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ? ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 53 దరఖాస్తులు రాగా, అందులో (18) రెవెన్యూ సంబంధిత సమస్యలు కాగా, (35) పంచాయతీ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్, ఆర్టీసీ, సివిల్ సప్లై, వ్యవసాయ, ఉపాధి, వైద్య ఆరోగ్య తదితర శాఖలకు చెందినవి ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో

డి.ఆర్. ఓ. నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు...!

సంగారెడ్డి ఆగస్టు 28 (నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది యూత్ కాంగ్రెస్ యువకులు బీఆర్ఎస్ సేల్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్ , పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు అధ్వర్యంలో చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు...

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చింతా ప్రభాకర్ అధ్వర్యంలో పనిచేయడానికి బీఆర్ఎస్ లో చేరామని .రానున్న ఎన్నికల్లో చింతా ప్రభాకర్ గెలుపుకు కృషిచేసి చింతా ప్రభాకర్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

చేరిన వారు దిలీప్ ,మధు , రవి, ఫాయాజ్, అక్బర్, శ్రీకాంత్ ,రమేష్ ,లక్ష్మీనారాయణ తదితరులు పాలొన్నారు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువకుల కీలకపాత్ర పోషించాలని ,రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులు బీఆర్ఎస్ పార్టీలో నూతనంగా పార్టీలో చేరిన వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు , నర్సింలు, సి డి సి చైర్మెన్ కసాల బుచ్చిరెడ్డి , మాజీ సీడీసీ చైర్మెన్ విజేందర్ రెడ్డి ,నక్క నాగరాజ్ గౌడ్ , రషీద్ , సొహెల్ , శ్రీకాంత్, ప్రభుగారి నాగరాజ్ ,విఠల్ , మసూద్ , తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలందించండి- మెడికోస్‌కి మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచన

మహబూబ్‌నగర్, ఆగష్టు 28: ప్రభుత్వ వైద కళాశాలలో ఎంబీబీఎస్ విద్యనభ్యసించిన ప్రతి విద్యార్థి గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించిన ఎంబీబీఎస్ విద్యార్థుల 2 వ స్నాతకోత్సవ కార్యక్రమానికి (2017 వ బ్యాచ్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి దేవుడిచ్చిన గొప్పవరమని, దేవుని తర్వాత ప్రాణాలు కాపాడేది డాక్టర్లని, అందువల్ల నిస్వార్థంగా సేవ చేయాలని, ముఖ్యంగా రాష్ట్రంలో నిరుపేదలకు ,గ్రామీణ ప్రాంతాలలోని వారికి వైద్య సేవలు అందించడానికి వైద్య విద్యార్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో చదివి వైద్య డిగ్రీ పొందిన ప్రతి ఒక్కరు ఎంబీబీఎస్ తో సరిపెట్టుకోకుండా, పీజీ ,సూపర్ స్పెషాలిటీ వంటి ఉన్నత చదువులు చదవాలని, అలాంటి చదువులకు అవకాశాలను మహబూబ్ నగర్లోనే కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అవడం వల్లనే మహబూబ్ నగర్ లాంటి జిల్లాలలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయ్యాయని, ప్రత్యేకంగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మెడికల్ కళాశాల మహబూబ్ నగర్ మెడికల్ కళాశాల అని ,మహబూబ్ నగర్ మెడికల్ కళాశాలకు మంచి చరిత్ర ఉందని, ఉస్మానియా, గాంధీ తర్వాత అత్యంత పోటీ ఉన్న మెడికల్ కళాశాల మహబూబ్ నగర్ మెడికల్ కళాశాల అని అన్నారు. మహబూబ్నగర్ కు మెడికల్ కళాశాల వచ్చిన తర్వాత, నర్సింగ్ కళాశాల తీసుకువచ్చామని, 500 కోట్ల రూపాయలతో చేపట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి త్వరలోనే పూర్తికానున్నదని తెలిపారు. ప్రభుత్వం వైద్య విద్యార్థులపై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని, విద్యార్థులు లక్ష్యాన్ని గొప్పగా ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కృషి చేయాలని అన్నారు.

మహబూబ్ నగర్ జిల్లాను మెడికల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని, భవిష్యత్తులో ఎయిర్ పోర్ట్ నుండి మహబూబ్ నగర్ కు సాధ్యమైనంత త్వరగా వచ్చేలా షాద్ నగర్ వరకు ప్రస్తుతం ఉన్న మెట్రో ట్రైన్ ను మహబూబ్ నగర్ వరకు పొదగించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహబూబ్ నగర్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణానికి కోటి రూపాయలను వారం రోజుల్లో మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

అంతేకాక ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియం నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పి ంచాలని, సాధ్యమైనంత త్వరగా దానిని మంజూరు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి వైద్య విద్య పట్టాలను బహూకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్ ,ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, ప్రిన్సిపల్ అకాడమిక్ డాక్టర్ నవ కల్యాణి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ నావల్ కిషోర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత దాసరి ప్రసాదరావు, డాక్టర్ విజయ ఎల్దండి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, ఆగష్టు 28: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలోని పాలేరు, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని గూడ వీరారెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన ధరావత్ మోహన్ కుమారుని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఖమ్మం నగరంలోని చైతన్యనగర్ లో పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్ నూతన గృహవేశ వేడుకలో పాల్గొన్నారు. వైయస్ఆర్ కాలనీలో ఓ వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా ఓ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం కొణిజర్ల మండలం పెద్దమునగాలలో సర్పంచ్ పరికపల్లి శ్రీను తల్లి వెంకటలక్ష్మి దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

భావితరాలకు చదువే సంపద- ముఖ్యమంత్రి జగన్

చిత్తూరు, ఆగష్టు 28: భావితరాలకు చదువే సంపదగా భావించామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం నగిరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తొలుత సిఎం హోదాలో నగిరికి విచ్చేసిన సిఎం కు ఆపార్టీ నేతలు, కార్యకర్తలు , ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నగిరిలో 31 కోట్ల ఖర్చుతో చేపట్టనున్న పలు నిర్మాణాలకు జగన్ శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ భావి తరాలకు చదువే సంపద గా భావించామని చదువుల కోసం తల్లిదండ్రులు అప్పుల పాలు కాకూడదన్నారు. 4 ఏళ్లలో విద్య కోసం 69 వేల 289 కోట్లు ఖర్చు చేశామన్నారు. విద్యా దీవెన లబ్ది పొందిన విద్యార్థుల తల్లి తండ్రులు కళాశాలకు వెళ్లాలని సూచించారు. అక్కడ అక్రమాలు వుంటే 1902 కి పిర్యాదు చేయండి చర్యలు తీసుకుం టామన్నారు. విద్యారంగం లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని,

3 వ తరగతి నుండే సబ్జెక్టు కు ఒక ఉపాధ్యాయుడిని నియ మించామన్నారు. రాష్ట్రంలో 31 వేల తరగతి గదుల్లో డిజిటలైజ్ చేశామని, మరో 33 వేల తరగతి గదులు సన్నద్ధం చేస్తున్నామన్నారు. 8 వ తరగతి నుండి విద్యార్థులకు ట్యాబ్ లు ఇస్తున్నామని , సి బి ఎస్ ఈ సిలబస్ ను ప్రారంభించి విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలు పెంపొంది స్తున్నామన్నారు.గోరుముద్ద లో పెను మార్పులు తెచ్చామని, అంగన్ వాడి లో పోషకాహార లోపం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

విదేశీ విద్య అందని ద్రాక్ష కాకూడదని గుర్తింపు పొందిన టాప్ 50 యూనివర్సిటీలు 350 కళాశాలల్లో సీటు సాధించిన విద్యార్థికి రూ. 1 కోటి 25 లక్షల వరకు చెల్లిస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది వుంటే అందరినీ చదివించండి సాయం అందిస్తామని,4 ఏళ్లలో 69 వేల 296 కోట్లు చదువుల కోసం ఖర్చు చేశామని చెప్పారు.

వెన్నుపోటు, శవ రాజకీయాలు బాబు చరిత

14 ఏళ్ల పాటు సిఎం గా పరిపాలన చేసిన బాబు ఒక్కటంటే ఒక్కటి మంచి పథకం తెచ్చారా అని ప్రశ్నించారు. వెన్నుపోటు, శవరాజకీయాలు ఆయన చరిత్ర అంటూ ఏద్దేవా చేశారు. సొంత కుమారుడిని నమ్మని బాబు దత్త పుత్రుడిని అద్దెకు తెచ్చుకుంటున్నారని విమర్శించారు. బాబు చేసిన వాగ్దానం ఒక్కటైన నెరవెర్చారా..అని ప్రశ్నించారు. సొంత మామకు వెన్ను పోటు పొడిచాడని ,ఇటీవల పుంగనూరు, అంగల్లు అల్లర్లకు ఆజ్యం పోసిన వ్యక్తి కొత్త మానిపెస్టో తో ముందుకు వస్తున్నాడని ప్రజలు మోసపో కూడదన్నారు. పుంగనూరు అల్లర్లలో ఒక పోలీసు కంటి చూపు కోల్పోయారు , మరో 69 మంది పోలీసులకు గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. యెల్లో మీడియా బాబు కు అండగా వుందని, దొంగ ఓట్లు, తనపై హత్యాయత్నం ఆరోపణలతో ఢిల్లీ కి వెళ్ళిన బాబు దొంగఓట్ల చేర్పింపులో గత ప్రభుత్వమే కీలకంగా వ్యవహరించిందని తప్పు పట్టారు . ఎన్టీఆర్ పేరుతో కేంద్రం కాయిన్ విడుదల చేస్తుంటే దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చావుకు కారణమైన వ్యక్తి నిస్సిగ్గుగా పాల్గొన్నాడని విమర్శించారు. రైతులు రుణాలు కట్టకకండని ప్రచారం చేసి మోసం చేశారని, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేస్తామని మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఎంత మంది కిచ్చారని అడిగారు.

అభివృద్ధి ఆగదు

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. లంచాలు లేని పాలన అందిస్తున్నామని, రూపు రేఖలు మారిన పాఠశాలలు, ఆసుపత్రులు ఇవి కాదా అభివృద్ధి అని ప్రశ్నించారు. రాష్ట్రం లో 53 వేల మంది డాక్టర్ లను నియమించామని, దేశంలో 69 శాతం స్పెషలిస్ట్ డాక్టర్ ల కొరత వుంటే ఏపిలో 3.98 శాతం మాత్రమే వుందన్నారు.అలాగే ప్రతి 50 కిలోమీటర్ల కు ఒక సముద్రపు పోర్టు నిర్మించేం దుకు అడుగులు వేస్తున్నామని ప్రకటించారు.

నగిరికి వరాల జల్లులు

ఫవర్లూమ్ లకు విద్యుత్ సుంకం మాఫీ చేస్తున్నామని సిఎం ప్రకటించారు. అలాగే రేణిగుంట చక్కెర కర్మాగారం ఉద్యోగులకు రూ. 21 కోట్లు చెల్లించి ఈ సభకు వచ్చామన్నారు. గాలేరు – నగరి అనుసందానం కోసం మంత్రి రోజా విజ్ఞప్తి మేరకు వేణుగోపాల సాగర్, వేపగుంట, అడవి కొత్తూరు ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని సిఎం ప్రకటించారు.

విద్యా దీవెన త్రైమాసిక నిధులు విడుదల

నగరిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా దీవెన త్రైమాసిక నిధులను బటన్ నొక్కి విడుదల చేశారు. 9, 32, 235 మంది విద్యార్థులకు సంబందించిన 8,44, 336 మంది తల్లుల ఖాతాలో 680.44 కోట్లు జమ చేశారు. (ఏప్రిల్, మే, జూన్) త్రై మాసానికి విద్యా దీవెన, విద్యా వసతి లకు రూ. 15.593 కోట్లు కేటాయించిన ప్రభుత్వం కేటాయించిందని సిఎం ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కే.నారాయణ స్వామి, జిల్లా ఇంచార్జి మంత్రి ఉషా శ్రీచరణ్, మం త్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆర్ కె. రోజా,రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్, విజయానంద రెడ్డి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, రాజంపేట, చిత్తూరు, పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, యన్. రెడ్డప్ప,డి ఐ జి అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ షన్మోహన్, ఎస్పీ రిశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీలు భరత్, ఎమ్మెల్యేలు సత్యవేడు,పూతల పట్టు, పలమనేరు, ఆదిమూలం ఎన్.వెంకటే గౌడ్, యం.ఎన్.బాబు,శ్రీశైలం దేవస్థానం కమిటీ చైర్మన్ చక్రపాణి రెడ్డి, నగరి మున్సిపల్ చైర్మన్ నీలమేఘం, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

నిజామాబాద్, ఆగష్టు 28: రాష్ట్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, విద్యా శాఖ సమగ్ర శిక్ష ఒప్పంద పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత- వెంటనే కనీస వేతన స్కేలు అమలు చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దిలీప్, ప్రధాన కార్యదర్శి కే.రాజు, ఉద్యోగులు కోరారు. విద్యాశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు అధిక సంఖ్యలో కలెక్టరేట్ వద్దకు తరలివచ్చారు.

ఈ సందర్భంగా తమ నిరసనను వ్యక్తం చేసి అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ? విద్యాశాఖ-తెలంగాణ సమగ్ర శ్రీ ఒప్పంద పద్ధతిలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో క్లస్టర్, రిసోర్స్, పర్సరిన్ భవిత కేంద్రంలో ఇన్ క్లుసివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ మండల స్థాయి లో వివిధ హోదాల్లో 21,000 పైగా ఉద్యోగులు గత 15 ఏళ్లు గా పనిచేస్తున్నామని తెలిపారు.

విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధే తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు.

తాము రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపికై ఉద్యోగ భద్రత అర్హత కలిగి ఉన్నామని పేర్కొన్నారు.

జాతీయ రికార్డు నెలకొల్పిన పారుల్ చౌధరి.. పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత



హంగేరి ఆగష్టు 28 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హంగేరి బుడాపెస్ట్‌లో జరుగుతన్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2023లో మహిళల 3వేల మీటర్ల స్టీపుల్‌చేజ్ ఫైనల్‌లో భారత అథ్లెట్ పారుల్ చౌధరీ 11వ స్థానంలో నిలిచింది. 9 నిమిషాల 15.31 సెకన్లలో గమ్యానికి చేరిన పారుల్ జాతీయ రికార్డు నెలకొల్పి.. 2024 పారిస్‌లో జరిగే ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. బుధవారం జరిగిన హీట్స్‌లో ఐదోస్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన పారుల్.. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో 11వ స్థానంలో నిలిచింది. 2,900 మీటర్ల స్ప్లిట్ వరకు 13వ స్థానంలో ఉన్న పారుల్.. చివరి వంద మీటర్ల స్ప్లిట్‌లో రెండుస్థానాలను మెరుగుపరుచుకొని 11వ స్థానంలో నిలిచింది.మరో వైపు పురుషుల 400 మీటర్ల రిలే ఫైనల్లో అనస్ యాహియా, అమోజ్ జేకబ్, అజ్మల్, రాజేశ్ రమేశ్‌లతో కూడిన భారత బృందం ఐదో స్థానాన్ని దక్కించుకుంది. భారత బృందం 2 నిమిషాల 59.92 సెకన్లలో గమ్యానికి చేరింది. ఇదిలా ఉండగా.. ప్రపంచ అథ్లెటిక్స్‌లో రాణించిన క్రీడాకారులను ప్రధాని మోదీ అభినందించారు. 400 మీటర్ల రిలే రేస్ వీడియోను ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన ప్రధాని.. 4400 మీటర్ల రిలేలో అనాస్, అమోజ్, రాజేశ్ రమేశ్, మొమ్మద్ అజ్మల్ రికార్డు సృష్టించి ఫైనల్స్‌లోకి ప్రవేశించారని, ఇది గుర్తుండి పోతుందన్నారు. భారతీయ అథ్లెటిక్స్‌కు నిజంగా చారిత్మాత్మకమైన పునరాగమనం'గా పేర్కొంటూ పోస్ట్ పెట్టారు.

బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి : ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

మెదక్, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో జరగని అభివృద్ధి తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిందని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మెదక్ మండలం కోంటూరు పెద్ద చెరువులో సబ్సిడీపై 1,84,500 చేప పిల్లల విడుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ.. జిల్లాలో చెరువులన్నీ నిండటంతో చేప పిల్లలు వదిలి నీలి విప్లవం తీసుకురావా లన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను పెంచి మత్స్యకారులు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ ఎం. లావణ్య రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, జిల్లా మత్స్యశాఖ అధికారి రజని, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, మెదక్ పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్ రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు కిష్టయ్య, మెదక్ ఎమ్మార్వో శ్రీనివాస్, నాయకులు రవి సిద్ధ గౌడ్, మోహన్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ ఎస్పీగా చంద్రమోహన్

మహబూబాబాద్, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): మహబూబా బాద్ ఎస్పీగా గుండేటి చంద్రమోహన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్పీగా పని చేస్తున్న శరత్ చంద్ర పవార్ ను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ కి బదిలీ చేశారు.మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన చంద్రమోహన్ 2012 గ్రూప్ 1 అధికారిగా పోలీస్ శాఖలో చేరారు. దేవరకొండ డిఎస్పీగా, కరీంనగర్ ఇంటెలిజెన్స్ డిఎస్పీగా పని చేశారు. కరీంనగర్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా పనిచేసి ఇటీవలే నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలోని మల్టీ ఏజెన్సీ ఆపరేషన్ సెంటర్ లో ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం మహబూబాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

-ప్రజలంతా సంతోషంగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం

-పెరిగిన సంపద పేద ప్రజలకు పంచాలనేదే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యం.

-జిల్లాలోని 9 మండలాలకు మందికి 4115 మంది వికలాంగులకు నూతన పెన్షన్ 4016.

-గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు , ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణా ఒక్కటేనని గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్ గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాలోని వికలాంగుల ఆసరా పించన్ల పెంపు పంపిణి కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రజల మనస్సు నిండ, కడుపునిండా వచ్చే నవ్వులే రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి దీవెనలని అన్నారు. అన్ని అవయవాలు పనిచేసిన వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన దివ్యాంగులని, ఎటువంటి కల్మషం లేకపోయిన విదివశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులని, వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండ, సగౌరవంతో బ్రతకాలని వికలాంగులను అక్కున చేర్చుకుని రూపాయలు 4016 లను అందిస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.

జిల్లాలోని 9 మండలాల్లో 3989 3మందికి పించన్లను అందించగా, అందులో 4115 వికలాంగులు ఉన్నారన్నారు. 4115 మంది వికలాంగులకు రూపాయలు 4016 చోప్పున 1,65,25,840 రూపాయలను పించన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సంపద పెరిగిందని పెరిగిన సంపదను పేదలకు పంచాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు పరుస్తున్నారని అన్నారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తెలంగాణ లొని సంపద ఎత్తుకుపోవడంతో సరిపడా నీళ్లు, కరెంటు లేక అరిగోసల పడ్డరోజులను గడిపామ న్నారు. సరైన ఉపాది లేక ఉన్న ఊళ్లను వదిలి వలసలు పోయి బ్రతికే దుస్థితిలో తెలంగాణ ప్రాంతం ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం వికలాంగులను సమాజం, ప్రజాప్రతినిధులు చులకన బావంతో చూసే వారని, వారికి 50 రూపాయల నుండి 200 వరకు ఎటుచాలని పించను మాత్రమే ఇచ్చేవని తెలిపారు. కొత్తగా ఎవరికైన పించను కావాలంటే, ఎవరైన చనిపోతే వారిస్థానంలో కొత్తపించను ఇచ్చే స్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవర్భావం తరువాత రాష్ట్రంలో పెరిగిన సంపద తిరిగి పేదలకే దక్కాలని రూపాయలు 2000 పించను అందించుకోవడం జరిగిందని అన్నారు. ఇటీవల వికలాంగుల పించనును 4016 లకు పెంచుకోవడం మాత్రమే కాకుండా జూలై మాసం నుండి బ్యాంకు ఖాతాల్లో పించను సొమ్మును జమచేయడం కూడా జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్య మంత్రి గారు ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల అవసరాలకు తగిన విధంగా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు కొరక ముందే వివిధ కులాలకు సంబందించిన పథకాలను వారికీ చేకూర్చే విదంగా ప్రవేశపెటడం జరిగిందని అన్నారు.ముఖ్య మంత్రి దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బందు, మైనార్టీలకు మైనార్టీ బందు, ఇంటిస్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. వితంత ువులకు,వికలాంగులకు, వృద్ధులకు, నెల నెల పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం అని ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రజలకు ఏవైతే అవసరాలు ఉంటాయో వాటిని గుర్తించి వారు నిత్యజీవితంలో అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారనిఅన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

జడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం వికలాంగుల కోసం దివ్యాంగుల కోసం పెన్షన్ పెంచడం అలాగే కారుణ్య నియామకాలు ఇవ్వడం స్వయం ఉపాధి లబ్ది పొందిన మహిళలు స్వయంగా ఎదగాలని కుట్టుమిషన్లు అందించడం జరిగిందని మహిళలు అభివృద్ధి చెందితే ఆ గ్రామం ఆ జిల్లా ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. దివ్యాంగుల అలన పాలన అందించి వారు ఆదరింపబడాలనే దిశగా పించన్లను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గతంలో సరైన పించను దారులకు సరైన ఆదరణ ఉండేది కాదని, తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రజల కష్టాలు దూరం చేసేలా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

అనంతరం మంత్రి 26 మంది లబ్ధిదారులకు మైనార్టీ బందు 26 లక్షల చెక్కుల పంపిణీ చేశారు.

ఇ శ్రమ్ కార్డులో పేరు నమోదై శిక్షణ పొందిన మహిళలకు ఔంశ అకాడమీ వారి సౌజన్యంతో48 మంది మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణీ చేశారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధ్వర్యంలో టీషర్ట్ ల ను పంపి ణీ చేశారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు టేబుల్ పుస్తకాలను అందించారు. ప్రభుత్వ సర్వీసులో మరణించిన కుటుంబాలలోని వారసులకు 11 మంది జూనియర్ అసిస్టెంట్స్ కు కారుణ్య నియామకాలు ఉత్తర్వులను అందచేశారు. అంగన్‌వాడీ టీచర్లకు కిట్లను అందచేశారు. వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం రుణాలు 14 మంది పిడబ్ల్యుడి సభ్యులకు 9.50 లక్షలను అందచేశారు .

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడిఎ పి.ఓ. అంకిత్, ఓఎస్ డి అశోక్ కుమార్, రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, డి ఆర్ డి ఓ నాగపద్మజా, ఎంపీపిలు, జెడ్పీటిసి లు, ఎంపీటీసి లు, కో?ప్షన్ మెంబర్లు, సంబంధిత అధికారులు, వికలాంగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలపై విచారణ జరపాలి

-బీజేపీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్

హైదరాబాద్, ఆగస్టు 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని తెలంగాణ బీజేపీ డిమాండ్ చేసింది.రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత బంధు, బీసీ, మైనార్టీలకు లక్ష రూపాయల సాయం, డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లేదన్నారు. లబ్ధిదారుల పేర్లను బహిరంగంగా ప్రకటించలేదు లేదా డబుల్ బెడ్రూమ్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల సంఖ్యపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. వివిధ సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్న దృష్ట్యా, బంధుప్రీతి, అవినీతి, రాజకీయాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై విచారణ జరిపేందుకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఆ నినాదంగా తీసుకుని కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. లబ్ధిదారుల ఎంపికపై ప్రభావం వివిధ పథకాల కోసం బలవంతంగా డబ్బులు తీసుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్న అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు సిఫార్సు చేసిన పేర్లను మాత్రమే పరిశీలిస్తున్నారని ఆరోపించారు.డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల సంఖ్య, వివరాలు చెప్పడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ప్రభాకర్ అన్నారు. ఈ పథకం కింద ఎన్ని ఇళ్లు నిర్మించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎన్ని ఇళ్లు కేటాయించారు, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించలేదన్నారు. కొన్ని జిల్లాల్లో డ్రా విధానంలో డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసే తాజా పద్ధతిపై । వ్యక్తం చేసిన బిజెపి సీనియర్ నాయకుడు, డ్రాకు ముందు లబ్ధిదారుల వివరాలను అధికారులు ప్రకటించలేదని ఆరోపించారు. డ్రాలో వారి పేర్లు మాత్రమే ఉన్నాయని, వారి పేర్లు ఉన్నాయని ఆరోపించారు. ఃఖీూ పార్టీ స్థానిక ప్రతినిధిచే సిఫార్సు చేయబడినవె అని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 1000 నుంచి 2000 ఇళ్ల వరకు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారన్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం తాజాగా జారీ చేసిన జీవో ప్రకారం ఒక్కో నియోజకవర్గంలో 500 ఇళ్లు మాత్రమే కేటాయిస్తూ బయటి వ్యక్తులకు బ్యాలెన్స్ ఇస్తారని, సీఎం కేసీఆర్ నిత్యం టోల్ వాగ్దానాలు చేసి ఎన్నికల తర్వాత మరిచిపోతారని అన్నారు.అవసరమైన డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించడంలో సీఎం కేసీఆర్ అసమర్థతను అంగీకరించాలని ఆ పార్టీ ధైర్యం చేసిందన్నారు. తాను ఇచ్చిన మాటను నిలబెటుకోనందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రధాని నరేంద్ర మోదీకి తమ్ముడంటూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యపై స్పందిస్తూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాలను ఐక్యం చేసేందుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దన్నయ్య పాత్ర పోషించింది అసదుద్దీన్ ఒవైసీ అని ప్రభాకర్ దుయ్యబట్టారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ఎంపీ ఒవైసీ ప్రస్తుతం అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్, వామపక్షాల మధ్య పెద్దన్నయ్య గా మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి, కుటుంబ పాలనకు ప్రజలు పట్టం కట్టారని, ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణలో బీజేపీ తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పిఎంజెడివై) విజయవంతంగా అమలుజరిగి తొమ్మిదేళ్లు పూర్తి

న్యూఢిల్లీ, ఆగష్టు 28:ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కోసం చేపట్టిన జాతీయ స్థాయి కార్యక్రమం - ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పిఎంజెడివై) అమలులోకి వచ్చి నేటికి 9 సంవత్సరాలు విజయవంతంగా పూర్తయింది.

2014 ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిఎంజెడివైని ప్రకటించారు. 2014 ఆగస్టు 28వ తేదీన ప్రారంభిస్తూ ప్రధానమంత్రి పేదలకు ఒక విషపూరితమైన సర్కిల్ నుంచి విముక్తం కలిగించే వేడుకగా దాన్ని అభివర్ణించారు.

ప్రపంచంలోనే అతి పెద్దదైన ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కార్యక్రమాల్లో ఒకటైన పిఎంజెడివై ద్వారా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కు దోహదపడే కార్యక్రమాల ద్వారా ఆర్థిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడానికి; సమాజంలో నిరాదరణకు గురవుతున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను ఆర్థిక కార్యకలాపాల్లో భాగస్వాములను చేసేందుకు నిరంతరం కృషి చేసింది. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ (ఎఫ్ఐ) మౌలిక బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని సమాజంలో నిరాదరణకు గురవుతున్న, అల్పాదాయ వర్గాలకు సరసమైన ధరల్లో ఆర్థిక సేవలు అందుబాటులోకి తేవడం ద్వారా మరింత సమాన, సమ్మిళిత వృద్ధికి దోహదపడుతుంది.

ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పేదల పొదుపును వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థలోకి తెస్తుంది. గ్రామాల్లోని తమ కుటుంబాలకు తేలిగ్గా సొమ్ము పంపేందుకు ఒక వనరును కల్పించడంతో పాటు వడ్డీవ్యాపారుల బారి నుంచి కాపాడుతుంది.

పిఎంజెడివై 9వ వార్షిక వేడుకల సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఒక సందేశం ఇస్తూ "9 సంవత్సరాల పిఎంజెడివై -అనుసంధానిత కార్యకలాపాలు, డిజిటల్ పరివర్తన దేశంలో ఆర్థిక సమ్మిళితత్వాన్ని విప్లవాత్మకం చేసింది. 50 కోట్

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

మహబూబాబాద్, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జిల్లాలోని పెద్ద వంగర మండలం కొరిపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దోనాల కరుణాకర్,ఎర్ర నర్సయ్య తోపాటు, తొర్రూరు మండలం పెద మంగ్యా తండాకు చెందిన వార్డు మెంబర్ జాటోత్ దేవా, జాటోత్ జితేందర్, జాటోత్ నిమ్మ, జాటోత్ నారాయణ, జాటోత్ హేమని, జాటోత్ నంద కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్వగ్రామం వరంగల్ జిల్లాలోని పర్వతగిరిలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

అలాగే తొర్రూరు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన 15 కాంగ్రెస్ కుటుంబాలు బీఆర్ఎస్ లో చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ పానలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళ పల్లి శ్రీనివాస్, పసుమర్తి సీతారాములు, రామ సహాయం కిశోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్, పులి వెంకన్న, ధరావత్ భాస్కర్, పులి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

-నూతన కలెక్టరేట్లో మొదటి ప్రజావాణి

-ప్రజావాణి కి వినతుల వెల్లువ.

మెదక్, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను నిబంధనలకు అనుగుణంగా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మెదక్ నూతన కలెక్టరేట్ లో జరిగిన మొట్టమొదటి ప్రజావాణి లో ఆయన , జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఓ పద్మశ్రీ తో కలసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. పాత కలెక్టరేట్ లోని అన్ని శాఖలు కార్యాలయాలు వచ్చే నెల 31 వ తేదీ వరకు నూతన కలెక్టరేట్ లోకి మారాలి అన్నారు. ఆయా శాఖలకు కేటాయించిన కార్యాలయ గదుల లో కాంట్రాక్టర్ తో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయించుకుని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారుల ది అని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 73 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పెన్షన్ 5, హౌసింగ్ పది ధరణి 41 వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 17 అందాయని తెలిపారు. సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శైలేష్ పిడి డిఆర్డిఏ శ్రీనివాస్ డీఏవో గోవింద్ డి సి ఎస్ ఓ బ్రహ్మ రావు వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మం నగరాభివృద్ధి : మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఆగస్టు 28 : హైదరాబాద్‌కు దీటుగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసినట్లు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని 23వ డివిజన్‌లో రూ.90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఖమ్మం బీఆర్ఎస్ సభలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ విడుదల చేశారని, ఆ నిధులతో నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతోనే అభివృద్ధి సాధ్యమైందన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఉద్యోగ విరమణ వయస్సును సర్కార్ పెంచినందుకు గాను నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అంగన్‌వాడీలతో కలిసి సీఎం చిత్రపటానికి మంత్రి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హసన్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సిహెచ్. మోహన్ ఆకస్మికంగా సందర్శించారు , అనంతరంవిద్యార్థులతో సమావేశం నిర్వహించి క్రమశిక్షణ, మంచి నడవ డిక విద్య , మంచి పలితాలు మొదలైన అంశాల పై సూచనలు ఇచ్చారు.. అలాగే అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల అడ్మిషన్ పెంచడం మరియు రాబోయే పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు అందించడానికి కృషి చేయాల్సిందిగా సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే అధ్యాపకుల మరియు కళాశాల కి సంబంధించిన రికార్డులని తనిఖీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ ఈ.వి ప్రమోద్ కు మార్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, అంకితభావంతో పని చేయండి.. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడండి: 8వ జాతీయ రోజ్ గార్ మేళాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, ఆగష్టు 28:క్రమశిక్షణ, అంకితభావంతో పని చేసి,దేశ సమగ్రత, సమైక్యతను కాపాడాలని, తద్వారా దేశ సేవలో భాగస్వామ్యులు కాబోతున్నారని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి అన్నారు.

"దేశ రక్షణకు మీరు అంకితం కాబోతున్నారు. నేటి నుంచి మీరు అంకితభావంతో పని చేస్తూ ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దబడతారు" అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హకీంపేట్ సిఐఎస్ఎఫ్, ఎన్ఐఎస్ఏ, అంతరిక్ష ఆడిటోరియంలో జరిగిన 8వ "రోజ్ గార్ మేళా" లో కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న 8వ రోజ్‌గార్ మేళాలో భాగంగా నియామక పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశానికి దిశా నిర్దేశం చేస్తూ, 1000-1200 సంవత్సరాల క్రితం నుంచే మన దేశంపై దాడులు జరిగాయని, ఎన్నో కుట్రలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. అయినప్పటికీ.. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు ఇప్పటికీ అలాగే నిలిచి ఉన్నాయన్నారు. ఎందరు ఎన్ని ప్రయత్నాలు చేసినా.. దేశ సమగ్రత చెక్కుచెదరలేదన్నారు. భారతీయుల్లో ఉన్న జాతీయ భావన, యువతలో ఉన్న దేశం అనే భావన, మన దేశ సమగ్రతను కాపాడేందుకు ఏదైనా చేయాలన్న సంకల్పమే ఇందుకు కారణం అని తెలిపారు.

దేశం ఈ రోజు శాస్త్రసాంకేతిక రంగాల్లో అమెరికాతో పాటు సమాన గౌరవాన్ని పొందుతున్నామని శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు. దానికి ఉదాహరణే ఇటీవల జాబిల్లిపై చంద్రాయాన్‌పై అడుగు పెట్టడమే అన్నారు. అందుకే యువతకు సాధికారత కల్పించడం ద్వారా నాటి వైభవాన్ని పున:ప్రతిష్టించుకునేందుకు ప్రధానమంత్రి మోదీ సంకల్పించారన్నారు.

మన దేశానికి ఉన్న ప్రత్యేకత మన యువబలం. యువత సామర్థ్యాన్ని దేశం కోసం సద్వినియోగం చేసుకోవాలనేది ప్రధానమంత్రి ఆలోచన అని మంత్రి తెలియజేశారు. ఇందుకోసం అవసరమైన నైపుణ్యాన్ని కల్పించడం తోపాటు, వారికి సరైన అవకాశాలు కల్పించడం ప్రధానమంత్రి ఆలోచన అని తెలిపారు. దీనికి తగ్గట్లుగానే 9 ఏళ్లుగా.. ఒక్కొక్కటిగా వ్యవస్థలో మార్పులు తీసుకొస్తున్నామన్నారు.

వచ్చే 25 ఏళ్ల కాలం 'అమృత కాలం'. భారతదేశ చరిత్రలో ఇది అత్యంత కీలకమైన సమయమని కేంద్రమంత్రి ఈ సందర్భంగా యువతకు తెలిపారు. ఈ సమయంలో.. మనలోని బానిస ఆలోచనల ను తొలగించుకుని కేవలం జాతీయవాద భావనను మదిలో నింపుకుని యువత ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ప్రభుత్వం యువతకు ఓవైపు ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే.. మరోవైపు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్యాన్ని అందిస్తూ.. ఉద్యోగాల కోసం వేచి చూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ప్రధానమంత్రి యువతను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.

"22 అక్టోబర్ 2022 నాడు దేశ యువతకు దీపావళి కానుకగా 'రోజ్‌గార్ మేళా'ను ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రతి నెల 50 నుంచి 70వేల మందికి పైగా యువతకు నియామక పత్రాలు అందజేస్తూ ఈ మేళాను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తోంది. నేడు జరిగిన రోజ్‌గార్ మేళా ఎనిమిదొవది. ఇవాళ్టి కార్యక్రమంతో కలుపుకుని మొత్తంగా 5.5 లక్షలకు పైగా మందికి నియామక పత్రాలు అందించాం. మిగిలిన లక్ష్యాన్ని కూడా నిర్దేశిత సమయంలో చేరుకుంటాం. గతంలో ఉద్యోగాలంటే సిఫారసు ఉంటేనే వచ్చేది.. కానీ నేడు ప్రతిభ ఆధారంగా, మీరు పడే కష్టం ఆధారంగా ఉద్యోగం మీదే అన్నట్లుగా ఉంది పరిస్థితి" ఉన్నట్లు కేంద్రమంత్రి శ్రీ కిషన్ రెడ్డి తెలిపారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) వంటి అధునాతన సాంకేతికను విద్యావిధానంలోకి తీసుకొచ్చింది. అదే సమయంలో ఎన్.ఈ.పి-2020 ద్వారా విద్యావిధానంలో నైతికతకు, సృజనాత్మకతకు పెద్దపీట వేసింది. ఇలా ఈ తొమ్మిదేళ్లలో చాలా మార్పులు వచ్చాయి. వచ్చే 25 ఏళ్ల అమృతకాలంలో.. మీరు మరింతగా శ్రమించి పనిచేస్తే.. భారతదేశాన్ని మళ్లీ 'విశ్వగురు'గా చూడడం మరింత సులువు అవుతుందని, ఈ దిశగా మీ సహకారం కావాలని కేంద్రం మంత్రి అన్నారు.

ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 28:(నేటినిజం ప్రతినిధి): ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, ఎన్.ఖీమ్యా నాయక్ లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్.డి.వో., ఆనంద్ కుమార్, వేములవాడ ఆర్డీఓ పి.మధుసూధన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి గంగయ్య , జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

కెన్యా రక్షణ మంత్రి 3 రోజుల భారత పర్యటన- 29 ఆగస్టున రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చలు

న్యూఢిల్లీ, ఆగష్టు 28:భారత్‌లో మూడు రోజుల పర్యటన కోసం కెన్యా రక్షణ మంత్రి ఆదెన్ బేర్ దువాలే 28 ఆగస్టు 2023న న్యూఢిల్లీ చేరుకున్నారు. రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ 29 ఆగస్టున ఆయనతో చర్చలు నిర్వహించనున్నారు. పర్యటనలో ఉన్న గౌరవ అతిథి తన బసలో భాగంగా గోవా, బెంగళూరులో గల భారతీయ ఓడరేవులు, రక్షణ పరిశ్రమలను సందర్శించనున్నారు.

సెప్టెంబరు 2022లో కెన్యాలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అక్కడ నుంచి ఉన్నత స్థాయి రాజకీయ పర్యటన రక్షణ మంత్రి దువాలేది. ఆయన తొలిసారి భారతదేశంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన ఆఫ్రికా దేశాలతో తన సంబంధాలకు భారత్ ఇచ్చే ప్రాముఖ్యతకు, ప్రత్యేకంగా భారత్, కెన్యాల మధ్య పెరుగుతున్న సహకారానికి ఈ పర్యటన సంకేతంగా ఉంటుంది.

IN THE COURT OF THE HONORABLE XII ADDL CHIEF JUDGE AT SECUNDERABAD

OP NO. 70 of 2023

Between;
Tushar Singh Varma
...Petitioner
AND
Maram, Venkat Reddy & Another
...Respondents.
To R1.
1. Maram. Venkat Reddy, S/o. Narsi Reddy, Aged: 40 years Occ: Business, R/o. H.No. 7-1-621/A/306, Srinivasa Nagar Colony, S.R. Nagar, Hyderabad. T.S.

Please take notice that the above petitioner have filed the above O.P. for compensation for the injuries sustain ed by Mr. Tushar Singh Varma, in R.T.A. against you and another Respondents. The above case is posted on **31-08-2023.** for your appearance at about 10-30 A.M. before the above said court. Hence you are hereby called upon to appear before the above said court on the above said time personally or through your counsel, If you are failed to appear the matter will be decided in your absence.

//BY THE ORDER OF THE COURT//

Smt. B. KALAVATHI REDDY
Advocate
Secunderabad.
Ph: 7780242277

ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని దూషించారని ఫిర్యాదు చేయడానికి వెళితే స్పందించని వన్ టౌన్ సిఐ..

-చట్టాన్ని గౌరవించి..ఏసీపీ సూచనల మేరకే.. సీఐని కలవడానికి వెళ్లాం

-ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆగ్రహం

కరీంనగర్, ఆగష్టు 28: ఏఐఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని ఉద్దేశించి, శనివారం సోషల్ మీడియాలో, కాంగ్రెస్ నాయకురాలు నేరెళ్ల శారద భర్త అయిన నేరెళ్ల ఆంజనేయులు గౌడ్ అసభ్య పదజాలాన్నీ ఉపయోగించి, అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఘటనపై, కరీంనగర్ టౌన్ ఏసిపి సూచనల మేరకు ఆంజనేయులు గౌడ్ పై సోమవారం వన్ టౌన్ కు ఫిర్యాదు చేయడానికి వెళితే సిఐ రవికుమార్ స్పందించకుండా..తమను గంటన్నర పాటు స్టేషన్లో నిలబెట్టి, కాలయాపన చేయించి, ఆపై సాయంత్రం పిటిషన్ తీసుకురావాలని చెప్పడంపై ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు గులాం అహ్మద్ హుస్సేన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తనతో పాటు ఎంఐఎం పార్టీకి చెందిన ఆరుగురు కార్పొరేటర్లు, నగర కమిటీ నాయకులు కలిసి ఆదివారం ఏసీపీ టౌన్ కు ఫిర్యాదు చేశామని, ఏసీపీ, వన్ టౌన్ సీఐని కలవాలని ఇచ్చిన సూచనల మేరకు పిటిషన్ ఇద్దామని వన్ టౌన్ కు వెళ్లి, పోలీసు సిబ్బంది ద్వారా సిఐకి సమాచారం ఇచ్చినప్పటికీ, ఓఆస్థి వివాదం అంశానికి ప్రాధాన్యతనిచ్చి, తమ పిటిషన్ తీసుకోవడానికి గంటన్నర పాటు స్టేషన్ ఆవరణలో నిలబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ వ్యవహరించిన తీరు చూస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి వ్యతిరేకంగా కనిపించిందన్నారు. ఇలాంటి అధికారుల తీరుతో ఫ్రెండ్లీ పోలీసింగ్ పై, ప్రజలకు అపనమ్మకం ఏర్పడుతుందని విమర్శించారు. వ్యక్తుల పరంగా పోలీసు స్టేషన్లలో ప్రాధాన్యత ఇవ్వొద్దన్నారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఫ్రెండ్లీ ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్నప్పటికీ, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేరెళ్ల ఆంజనేయులు గౌడ్ కు ఉన్నటువంటి సంబంధం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఇంతగా అవమానించి, సీఐ తమపై అసహనంతో, చిన్న చూపు చూశారని ఆరోపించారు. చివరికి సిఐ వ్యవహరిస్తున్న తీరుపై ఏసీపీ టౌన్ కు తాము ఫోన్ లో సమాచారం ఇచ్చామని, ఏసీపీ ఫోన్ చేసి చెప్పినా, సీఐ స్పందించకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎప్పుడూ ఫ్రెండ్లీ పోలీసింగ్ కు తమ పార్టీ మద్దతు గా ఉందని, చట్టానికి వ్యతిరేకంగా తాము ఎన్నడూ వెళ్లలేదని గుర్తేరుగలన్నారు.

గతంలో ఇలాంటి చేదు అనుభవాలు తమకు ఎప్పుడూ ఎదురు కాలేదని, ప్రస్తుతం ఈ పరిణామాలు చోటు చేసుకోవడం బాధించిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా, చట్టం దృష్టిలో అందరినీ ఒకే రకంగా చూసేలా, ఇలాంటి అధికారుల వైఖరిపై నిఘా పెట్టాలని రాష్ట్ర డీజీపీకి, జిల్లా పోలీసు కమిషనర్ కు గులాం అహ్మద్ విజ్ఞప్తి చేశారు. ఏఐఎంఐఎం పార్టీ అఖిలభారత అధ్యక్షుడిని ఉద్దేశించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన నేరేళ్ల ఆంజనేయులు గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు ఆతిన, అజర్ దబీర్, ఫసియుద్దీన్ ఖాలీద్, అంజద్ ఖాన్, కరీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూయుజె (టీజేఎఫ్)

-ఆపదలో అపన్నాహస్తం

- వీడియో జర్నలిస్టు ఆర్షద్ కు రూ.10వేల ఆర్థిక సహాయం

ఖమ్మం, ఆగష్టు 28: (నేటి నిజం ప్రతినిధి): యూనియన్ లో కొనసాగుతున్న జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చినటీయూ డబ్ల్యూయుజె (టీజేఎఫ్) యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటోందని యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి అన్నారు. యూనియన్ ను నమ్ముకుని, యూనియన్ బలోపేతం కొరకు తమవంతు బాధ్యతగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఎలాంటి ఆపద వచ్చిన, అనారోగ్య భారిన పడిన వారికి యూనియన్ ఆనవాయితీగా గత కొన్నేళ్లుగా తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తూ అపన్నాహస్తంగా నిలుస్తోందని తెలిపారు. టివిజేఏ లో సభ్యునిగా ఉన్న వి6 టివి ఛానల్ ఉమ్మడి జిల్లాల వీడియో జర్నలిస్టు ఆర్షద్ కు పని ఒత్తిడి కారణంగా గత కొన్నిరోజుల క్రితం తీవ్ర అనారోగ్యం భారిన పడిన విషయం యూనియన్ దృష్టికి వచ్చింది. దీనిలో భాగంగా తెలంగాణ వీడియో జర్నలిస్టు అసోసియేషన్ (టివిజేఏ) జిల్లా అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన తోటి జర్నలిస్టులతో కలిసి సోమవారం ఖమ్మం నగరంలోని తుమ్మలగడ్డ ఏరియాలో నివానం ఉంటున్న కెమెరామెన్ ఆర్షద్ స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రారవి, యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు లు జర్నలిస్టులతో కలిసి కెమెరామెన్ ఆర్షద్ కు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యం చాటుకున్నారు. ఆర్షద్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆర్షద్ కు మనోధైర్యం కల్పించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీడియో జర్నలిస్టులు షేక్.ఫయాజ్ (ఐన్యూస్), పృథ్వి(ఎన్ టివి), యూసుఫ్(డిడి న్యూస్), కల్లూరి గణేష్ (మహాన్యూస్), సునీల్(రాజ్ న్యూస్), నాగేశ్వరరావు (బిఆర్ కె న్యూస్), నరేష్(జర్నలిస్టు టివి), రవి (వి6వెలుగు,ఫోటోగ్రాఫర్), టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ (ప్రైమ్9 న్యూస్ స్టాఫ్ రిపోర్టర్), సహాయ కార్యదర్శి జానీపాషా (రూలింగ్ టివి కరస్పాండెంట్), జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టెంజూ నగర అధ్యక్షులు యలమందల జగదీష్, బండి కుమార్, ముత్యాల కోటేశ్వరరావు, సాయి, యూనియన్ మీడియా ఇంచార్జ్ పి.తిరుపతిరావు, వేల్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు - ట్రాక్టర్ ఓనర్ల, డ్రైవర్లకు ఆర్ ఐ, ఎస్ ఐ వార్నింగ్

నిజామాబాద్, ఆగష్టు 28: బీర్కూర్ మండల కేంద్రంలో ట్రాక్టర్ ఓనర్ల, డ్రైవర్లతో ఎస్.ఐ. నర్సింలు, ఆర్.ఐ.సురేందర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు నడిపిస్తున్న నేపథ్యంలో ఎస్.ఐ.నర్సింలు మాట్లాడుతూ సరైన పత్రాలు లేనిది ట్రాక్టర్ రోడ్ మీద తిరిగితే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు.అంతే కాకుండా ట్రాక్టర్ నడిపే డ్రైవర్ కు లైసెన్స్ తప్పనిసరి అని సూచించారు.

అనంతరం ఆర్.ఐ సురేందర్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన తరంగా కేసులు నమోదు చేస్తామని ట్రాక్టర్ యజమానులకు సూచించారు.ఇసుక రవాణా చేసే వారు,ఇంటి నిర్మాణానికి ఇసుక అవసరం వున్న వారు డీడీ తీసి పర్మిషన్ తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో ఎస్.ఐ. నరసింహులు తోపాటు ఆర్.ఐ సురేందర్,ట్రాక్టర్ యజమానులు బాబ్జీ,లింగం,మోహిన్, సాయిలు, కిషన్, ఆరిఫ్, మన్నాన్,రవి, బస్వంత్ పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.